JEE MAIN 2026
దేశం మొత్తం మీద వచ్చిన
100 పర్సంటైల్స్
26, అందులో
7 నారాయణవే

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్
: fb.com/vaartha Digital

JEE MAIN 2026
8 రాష్ట్రాల్లో టాపర్స్
నారాయణ విద్యార్థులే
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 80 పేజీలు: 10+4 వెల: 6.50



# ఓపెన్ కేటగిరీలో నారాయణ సాధించిన ఆలిండియా 100 లోపు మరియు 1000 లోపు ర్యాంకులు

- AIR 10 THAMMINA GIRISH
- AIR 14 SAI RITHVIK REDDY VENKAT R V
- AIR 17 MADHAV VIRADIYA
- AIR 19 VIVAN SHARAD MAHISWARI
- AIR 21 NARENDRABABU GARI MAHITH
- AIR 24 DORANALA BHAVITESH REDDY
- AIR 27 AYILA VENKATA HEMANTH K R
- AIR 29 A VISHNU SAI THEJA
- AIR 32 AARUSH GOEL
- AIR 37 KUCHI SANDEEP
- AIR 40 BYPUNENI CHETHAN SREE SAI
- AIR 40 KATASANI VAMSHI KRISHNA REDDY
- AIR 44 HARSH BAJPAI
- AIR 56 GOVIND PANDEY
- AIR 61 KOSHANAM SAI DIVYANSH
- AIR 64 VELDURTHI HARSHITH
- AIR 66 MALLAVARAPU AASNA
- AIR 74 T SAI VINEEL
- AIR 76 AGASTYA REMANI
- AIR 97 KUNSHIV ANEJA
- AIR 113 KONDALA KANISHKA
- AIR 117 SHIVAM JYOTI
- AIR 117 VASANTHU ANVI
- AIR 121 MANAS JINDAL
- AIR 123 PENTA SRISANTH
- AIR 142 ARCHIT ARORA
- AIR 146 ROHIT SREENIVAS
- AIR 147 BEJUGAMA ANSHUL
- AIR 149 NIPUN SHARMA
- AIR 149 GAURAV SHARMA
- AIR 153 EADARA YASWANTH SAI
- AIR 162 SANVI PATIDAR
- AIR 168 PARIKSHIT SINGH RAJPUT
- AIR 176 GUDIPATI PAVAN KUMAR
- AIR 185 BODDI DHEERAJ
- AIR 188 NADIPALLI SAI SRIRAM
- AIR 200 SHRESTH SURAIYA
- AIR 200 JAKKI ABHINAV SHYAM
- AIR 205 KOTHA RUSHYANTH REDDY
- AIR 213 ADULA SAI NIKITH
- AIR 224 NIRVAAN TOTLANI
- AIR 230 ADITYA PAWAN KUMAR T
- AIR 233 TELLURI SHREYAS REDDY
- AIR 248 VENKAT TANMAY KUMAR
- AIR 259 AKSHIT BOYAPATI
- AIR 261 NIRANJAN BABU
- AIR 281 K BHUVANA KEERTHI
- AIR 285 ISHAN GUPTA
- AIR 297 AARAV GUPTA
- AIR 300 NALLADI SASEENDRA
- AIR 301 LIKKI SAI KUSHWANTH
- AIR 302 GOLLA SREE HARSHITH
- AIR 304 NACHIKETH VAASISHTA
- AIR 305 DESHAM SANMATHI VARDHINI
- AIR 314 SANGA JAGRUTH
- AIR 323 VETCHA VENKATA SAI LOKESH
- AIR 326 AMIN KALP DHIREN
- AIR 329 K MAHAMMAD HAARIS ALI
- AIR 337 V SAI SHASHANK GORTI
- AIR 339 KESHAV NIRAJ AGARWAL
- AIR 340 PARIKH KUSHAL NIKHIL
- AIR 346 DAKSH HEMNANI
- AIR 353 SOHAM AMIT PEDNEKAR
- AIR 359 M VEDA CHARAN REDDY
- AIR 361 ARNAV GUPTA
- AIR 376 SHAIK FAISAL AHMED
- AIR 378 KOTA YASHWIN
- AIR 383 BACHUPALLY ABHIJITH RAO
- AIR 384 M RAM SAI CHARAN
- AIR 394 POTHUGANTI ANIRUDH
- AIR 410 ANSHUL AKHIL DHELIA
- AIR 416 NAINI RETHWIK RAO
- AIR 419 HARSHIT JINDAL
- AIR 420 A SRICHARAN
- AIR 425 V SHREYAS REDDY
- AIR 427 B CHARISH VARDHAN GOUD
- AIR 436 NAMAN GOYAL
- AIR 438 AKSHANSH GOYAL
- AIR 443 CHEKURU LOKESH PRASAD
- AIR 444 ALLU ROHITH
- AIR 446 YASH HARESHKUMAR KALVANI
- AIR 447 SARTHAK MUKESH AGARWAL
- AIR 462 VIRAT PILANIA
- AIR 471 ADITYA KUMAR
- AIR 473 ADHIRATH M PATIL
- AIR 476 RISHIT RAJ KOTHARI
- AIR 477 MANHAR RAWAT
- AIR 482 B R DARSHAN
- AIR 485 NAMAN MAHESH SARDA
- AIR 498 PARICHAY SINGHAL
- AIR 526 MAHIL MOHAN MANI
- AIR 539 V REDDYPRASAD REDDY
- AIR 541 VIVAAN ROHAN SHAHANE
- AIR 549 ARRABELLI DEEPIKA RAO
- AIR 559 BANKURU PRAVEEN
- AIR 561 PASUPULA AKSHAY VASISTA
- AIR 568 BIBAASWAN DAS
- AIR 572 REDDI SAI SAHITHI
- AIR 574 SANYAM SARTHAK
- AIR 575 TUNGALA YASWITHA
- AIR 580 SAKET TAMRAKAR
- AIR 588 NANGUNOORI AKSHAYA
- AIR 591 MALIK MOHAMMAD FAHEEM
- AIR 595 OJAS BIRLA
- AIR 598 KOUKUNTLA KARTHIKEYAN
- AIR 611 MANU PARAMESHWARAN
- AIR 620 MUKUL MAHATO
- AIR 630 SAKSHAM VISHAL MIHANI
- AIR 635 ADITYA KUMAR
- AIR 636 UTKARSH ASHUTOSH LAKHAMARA
- AIR 639 ADITYA MATHUR
- AIR 643 Bhagyesh Devendra Jain
- AIR 644 ANANT SANGHI
- AIR 646 SEERAPU VENKATA VYSHALI
- AIR 647 MUHAMMED EHAN YASEER
- AIR 652 PATNAM THARUN KUMAR
- AIR 654 KARTHIKEYAN
- AIR 655 MEHA JAIN
- AIR 662 HIMANSHU
- AIR 665 CHAGALETI HEMANTH REDDY
- AIR 673 DARSHIL MODI
- AIR 688 KOLLA MAYUKH REDDY
- AIR 694 THOTA NIHAL
- AIR 710 GORLE PRAVEEN
- AIR 726 EVIN JUBY ISAC
- AIR 735 VIDIYALA SUSHANTH
- AIR 738 KUNUTHURU LOKESWAR
- AIR 746 AKSHAT KUMAR YADAV
- AIR 760 YALLANKI MAHITHA
- AIR 762 GUNTAKA ANUDEEP REDDY
- AIR 775 BATTINA CHARAN
- AIR 776 TIKSHAN GARG
- AIR 790 A SUCHARITHA VENKATA PRAJNA
- AIR 812 SAKET SUNIL AGRAWAL
- AIR 813 VED PRATIK PATEL
- AIR 831 CHINMAY NILESH GOKHALE
- AIR 840 SAI SRI CHARAN ANEM
- AIR 853 TANDYALA PAVAN SAI
- AIR 864 SHAURYA AGGARWAL
- AIR 868 SHAIK FARHAN
- AIR 875 SOHAM GUPTA
- AIR 876 PUVVALA KAVYA SRI ANVIDHA
- AIR 889 M JAGADEESH
- AIR 897 T HARIKA SRI MODA KOUSHIKA
- AIR 900 K SHREEYASH SANTOSH
- AIR 915 PRANSHU ROUTRAY
- AIR 916 PARVA MINESHBHAI SHAH
- AIR 921 BYTARU SAI CHARAN
- AIR 937 BHASWANTH KAVURI
- AIR 938 CHETAN MALVIYA
- AIR 954 VENATI KHUSHAL REDDY
- AIR 956 PRANAV SINGLA
- AIR 960 SIDDHARTH DEEPAK
- AIR 962 KAMBHAMPATI MANASA
- AIR 986 BABBURI LOKESH

*And Many More....*

**IIT-JEE & NEET LONG TERM 2026**
**ADMISSIONS OPEN FOR NEET : 1800 102 3344**

JEE MAIN 2026 అన్ని కేటగిరీలలో ఆలిండియా 10లోపు ర్యాంకులు ▸ 6

JEE MAIN 2026 అన్ని కేటగిరీలలో ఆలిండియా 100లోపు ర్యాంకులు ▸ 90

JEE MAIN 2026 అన్ని కేటగిరీలలో ఆలిండియా 1000లోపు ర్యాంకులు ▸ 715

SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

#YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

JEE MAIN 2026లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 27 ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
నిజామాబాద్
: fb.com/vaartha Digital
Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 80 పేజీలు: 10+4 వెల: 6.50

JEE MAIN 2026లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000 లోపు 166 ర్యాంకులు



వార్త

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

- తిరుక్కురళ్

# ఆపన్నహస్తం అందించాలి

వానలో తలకడుక్కుందామని వెళ్లితే వడగండ్లు పడ్డట్టుగా ఉంది రైతుల పరిస్థితి. భానుడు భగభగ మండాల్సిన సమయంలో వర్షాలు ఏమిటి? అందులో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షాలు ఏమిటి? అన్నదాతలపై ప్రకృతి పగబట్టిందా? లేక ప్రకృతికి పిచ్చిబట్టిందా? అన్నట్లుగా ఉంది పరిస్థితి. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగంలో ఇదే పరిస్థితి నెలకొంటున్నప్పటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో ఈ విపత్కర పరిస్థితులు మరింతగా అలుముకుంటున్నాయి. ఇటీవల రెండు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు వేలాది ఎకరాల్లోని పండ్ల తోటలతోసహా అనేక పంటలు ధ్వంసమవుతున్నాయి. ముఖ్యంగా ఆదివారం వరుణ దేవుడి ప్రతాపానికి తెలంగాణలో అనేక ప్రాంతాలు విలవిల్లాడాయి. వేలాది ఎకరాల్లోని పండ్లతోటలతోసహా అనేక పంటలు నీటిపాలయ్యాయి. ప్రత్యేకించి తెలంగాణ జిల్లాల్లో ఈదురుగాలులతో కురిసిన అకాల వడగండ్ల వానలు రైతుల నెత్తిన పిడుగుపాటుగా పరిగణించాయి. ఒకపక్క కొన్ని ప్రాంతాల్లో గుక్కెడు నీళ్ల లేక ప్రజలు అల్లాడుతుంటే మరికొన్ని చోట్ల అకాల వర్షాలతో రైతాంగానికి కోలుకోలేని పరిస్థితులు తెచ్చిపెట్టాయి. అక్కరకు రాని సమయంలో కురిసే ఈ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు కోట్లాది రూపాయల విలువైన ధాన్యపు రాసులు నీటిపాలయ్యాయి. నష్టాల గూర్చి ఇప్పటికిప్పుడు కచ్చితమైన అంచనాలు రానప్పటికీ లక్షలాది ఎకరాల్లో పంటలకు నష్టం జరిగిందనేది అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. కోతకు వచ్చిన వరిపై కొన్ని ప్రాంతాల్లో నేలకు ఒరిగితే మరికొన్ని ప్రాంతాల్లో కోతలు కోసి కుప్పలు నూర్చి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న ధాన్యపు రాసులు నీటిపాలయ్యాయి. ఈసారి తెలంగాణలో యాభైమూడు లక్షల ఎకరాలకుపైగా ఈ రబీ సీజన్‌లో సాగు చేశారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో స్థలాలు లేక ఏకంగా జాతీయ రహదారుల పక్క ఉన్న సర్వీసు రోడ్లపై కిలోమీటర్ల కొద్దీ రైతులు వరి, ధాన్యపు కుప్పలు పోశారు. రోజుల తరబడి కొనుగోలుదారుల కోసం ఎదురు చూస్తున్నారు. మొక్కజొన్న రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.2,400 మద్దతు ధరకు కేవలం ఎనిమిదివేల క్వింటాళ్లే కొనుగోలు చేస్తామని పరిమితులు విధించడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. ఒకపక్క వరుణుడు ఉరుము, మెరుపుల బెదరింపులు, మరోపక్క కొనేవారు లేకపోవడం మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇక మామిడి రైతుల పరిస్థితి కోలుకోలేకుండా పోతున్నది. గత రెండేళ్లుగా మిర్చిపంట ద్వారా మామిడికి సోకిన తేనెబంక తెగులు ఎన్ని మందులు కొట్టినా వదలడం లేదు. అంతో ఇంతో మిగిలిన కాయలు ఈ వడగండ్ల వర్షాలతో నేల రాలిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులు మామిడి చెట్లను కూకటివేళ్లతో పెకిలించివేశాయి. ముందస్తుగా కోతలుకోసి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యంవర్షాలకు తడిసిపోయింది. చివరకు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం నీటిపాలైందంటే ఎవరిని నిందించాలి. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వేదికలు ఎక్కి చెప్పుకునే పాలకులు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యానికి కూడా రక్షణ కల్పించలేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఎంతో వ్యయప్రయాసలకుఓర్చి పండించిన ధాన్యం మార్కెట్ యార్డుకు తెచ్చిన తర్వాత నీటిపాలైందంటే ఏమనుకోవాలి. మార్కెట్‌కు వచ్చిన తర్వాత ధాన్యాన్ని వర్షం నుండి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? రైతులు మార్కెట్లో తమ ధాన్యాన్ని అమ్ముకున్నందుకు వివిధ పన్నుల రూపేణా చెల్లించిన డబ్బులో కొంతైనా వారికి కనీస వసతులు కల్పించడానికి వెచ్చిస్తే ఈ పరిస్థితులు దాపురించేవి కావు. మార్కెట్ యార్డులనిర్వహణ ఒక మాయాజాలంగా మారింది. వ్యవసాయరంగంలో లోటుపాట్లు తెలిసిన రైతు ప్రతినిధులను పాలక మండళ్లలో నియమిస్తే కొంతలో కొంతైనా రైతులకు మేలు జరిగేది. కానీ ఏనాడో ఎన్నికలకు స్వస్తి పలికారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. ఎన్నికల్లో పోటీ చేయలేనివారు, పోటీ చేసి ప్రజలతో తిరస్కరించబడినవారు తమ తోకలుగా బాకాలుగా కాలం గడుపుతున్నవారిని ఈపాలక మండళ్లలో నియమిస్తున్నారు. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా వందలాది కోట్ల రూపాయల నిల్వలున్నా రైతు సమస్యలు పరిష్కరించేవైపు వెచ్చించలేకపోతున్నారు. ఫలితంగా రైతులు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కూడా అరవైఐదు శాతానికిపైగా ప్రజలు చిన్న,సన్నకారు రైతుల కమతాలే. వీరంతా వ్యవసాయ ఆధారంగా బతుకు వెళ్లదీస్తున్నారు. కుటుంబాలు తాతల కాలం నాటి నుంచి చేస్తున్న వ్యవసాయంపైనే నష్టం వచ్చినా, కష్టం వచ్చినా ఆ భూములపైనే ఆధారపడి కాలంవెళ్లదీస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకుంటున్న రాష్ట్రాలకు కేంద్రం అందిస్తున్న సహాయం కంటితుడుపుగానే ఉంటుంది. పంటనష్టం మదింపునకు మీనమేషాలు లెక్కపెట్టకుండా తక్షణం బృందాలను పంపి అంచనాలు సిద్ధం చేయాలి. రైతు లేనిదే రాజ్యమేలేదు. రైతుసంక్షేమం, రైతుశ్రేయస్సే తమ చెప్పుకుంటున్న పాలకులు అపార నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి. రైతుల పరిస్థితి ఆవేదన భరితంగా ఉంది. ఇలాంటి సమయాల్లో ప్రజాపాలకులమని చెప్పుకునేవారు ఆపన్నహస్తం అందించాలి. ఇప్పటికైనా పాలకులు ఆపదలో ఉన్న అన్నదాతలకు చేయూతనివ్వడంలో జాప్యం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. కాలయాపనకు ఇది తరుణం కాదు. రైతుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం దేశానికి క్షేమం కాదు.

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### అడ్మిషన్ల వేటలో ప్రైవేట్ విద్యా సంస్థలు

ఈ ఏడాది మా విద్యాసంస్థలో మీ సర్వీసులు కొనసాగించాలంటే ఒక్కొక్కరూ ఖచ్చితంగా 20 అడ్మిషన్లు చేయాలి. లేదంటే మీసేవలు మాకుఅవసరంలేదు అని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి లక్ష్యాలు నిర్దేశిస్తున్నాయి. దీంతో వేసవి సెలవులు ప్రారంభానికి ముందే గ్రామాల్లో అడ్మిషన్ల వేట మొదలైంది. మాస్కూల్‌లో కాలేజీలోచేర్పించండి. మీ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. ఫీజు రాయితీలు కూడా కల్పించి నాణ్యమైన విద్యనందిస్తామంటూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు. మరోవైపు పదో తరగతి పరీక్షలు పూర్తికావడంతో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు కూడా ఇంటర్ విద్యార్థుల అడ్మిషన్లకోసం అన్వేషణ సాగిస్తున్నాయి. కళాశాలలు, పీఆర్వోల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్‌లు, కాల్స్ వస్తున్నాయి. ముందుగానే అడ్మిషన్ కన్‌ఫర్మ్ చేసుకుంటే ఫీజులోరాయితీ వర్తిస్తుందని చెబుతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### ఇళ్ల స్థలాల పంపిణీ చేపట్టాలి

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలోవికలాంగులఉద్యోగులకు ఇండ్ల స్థలము ఇవ్వాలి. వారి నెలనెల జీతంనుండి కొంత డబ్బులు కట్ చేసుకొని ఈసౌకర్యం కలిపించాలి. 10 సంవత్సరాల కాలం పరిమితంతో ఈ పథకం పెట్టాలి. తక్కువ సర్వీస్ ఉంది. కనీసం ఉద్యోగం నుండి దిగి పోయిన తరువాతఇంటిలో ఉండవచ్చు. దయచేసి ఈపథకం తప్పకుండా పెట్టండి. 50వేల జీతం పొందే వికలాంగుల ఉద్యోగాలు చేస్తూ ఉన్నవారికీ ఈ అవకాశం కలిపించాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### ప్రాణాలు తీస్తున్న శబ్ద కాలుష్యం

ఆధునిక నాగరికత వేగంగా ముందుకు సాగుతున్న కొద్దీ మన జీవితాల్లో శబ్ద కాలుష్యం ప్రమాదకరమైన సమస్యగా నిశ్శబ్దంగా పెరుగుతోంది. నగరాల విస్తరణ, పెరుగుతున్న ట్రాఫిక్, నిరంతరం వినిపించేహారన్లు, లౌడ్‌స్పీకర్లు, పరిశ్రమల శబ్దాలుకలిసి మన జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయి. ఈపరిస్థితి మనఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, ఈసమస్య తీవ్రతను అర్థం చేసుకోవడానికిసరైనపరిశోధనలుఅవసరమనికేంద్రం సూచిస్తోంది.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### వీగిపోయిన బిల్లు

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో వీగిపోయింది. డీ లిమిటేషన్ అనే ఒక పదాన్ని దక్షిణాది రాష్ట్రాల మీద రుద్దుతూ చెబుతున్నారు. కారణాలు ఏమైనప్పటికీ మహిళలకు రిజర్వేషన్ ఎంత శాతం ఇవ్వాలి?ఎందుకు ఇవ్వాలి?ఆడ పని మగపనిఅని బేధం ఉన్నదా మగవాళ్ళు చేయగల పనులన్నీ ఆడవాళ్లు చేయగలరా అనే కొన్నిప్రశ్నలు చూస్తే ఆధునిక యుగంలో ఆడ పని, మగ పని అని తేడా లేదు. ఒక జన్మనివ్వడం తప్పించి మగవాళ్ళు ఆడవాళ్ళ చేయగలిగిన పనులన్నీ చేస్తున్నారు. అదేవిధంగా ఆడవాళ్లు కూడా మగవాళ్ళతో సమానంగా పోటీపడి కొన్నిసార్లు మగవాళ్ళకంటే గొప్పగాకూడా మగవాళ్ళు చేయగలిగిన పనులు చేస్తూ ఉన్నారు. వైఫ్అండ్ హస్బెండ్ ఉద్యోగం చేస్తున్న ఈ రోజుల్లో మగవాళ్ల ఆడవాళ్ల వంటలు చేస్తున్నప్పుడు సహాయపడుతూ ఉంటారు. ప్రతిహోటల్లో కూడా అన్నా క్యాంటీన్లో కూడా పూర్తిగా ఆడవాళ్ళని నియమించేలా ఆడవాళ్ళకే ఉద్యోగాలు ఇచ్చేలా ప్రభుత్వాలు చూస్తే మహిళలకు రిజర్వేషన్‌తోపాటుమంచిపనిఉపాధిదొరుకుతుందని అనుకోవచ్చేమో!

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### రైతన్న బాధలు

నేటి సమాజంలో రైతన్న పంట విక్రయించే సమయంలో ఎదురయ్యే బాధలు అంత ఇంత కావు. పండించిన పంటను ఊర్లో అమ్ముదామంటే కాంట పేరుతో, పంట పత్రాలు పేరుతో దళారులమోసం, ప్రభుత్వ మార్కెట్లో అమ్ముదమంటే బస్తాల కిలోల పేరుతో, దళారుల కుమ్మక్కై రేటు తగ్గించి మోసం చేస్తున్న వైనం, ఇలాంటి విధానాలను అరికట్టి మార్కెట్ యార్డులో మొత్తం సీసీకెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర అధికారి పర్యవేక్షణ ఉంటేనే రైతన్న భవిష్యత్తులో నిలవగలడు, బ్రతకగలడు. లేదంటే అంధకారమే.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### కేసుల విచారణలో జాప్యం

ఎవరు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది సమాచారహక్కు చట్టంకమిషనర్ల పనితీరు. పాత కమిషనర్లు పోయి కొత్తవారు వస్తే ఏదో ఉద్ధరిస్తారు అనుకుంటే, కొత్తవారు వచ్చినా పనితీరు అలాగేఉంది. ఎన్నాళ్ళు ఈ విచారణలు. పిఐఒలు గానీ అప్పిలైట్లు గానీ సరిగా పని చేయకపోవటానికి కారణం ఈ కమీషనర్లే. వీరి మీద చర్యలు ఉండవు. ఈ అలుసు చూసుకొని వాళ్ళు ఇలాగే సమాధానాలు ఇస్తారు. జరిమానాలు గాని , శాఖాపరమైన చర్యలు గాని కమిషనర్లు వెయ్యరు. మరి కొత్త కమిషనర్లు వచ్చి ఏమిటి ప్రయోజనం?

-నార్నే వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# పశ్చిమ బెంగాల్ రాజకీయ వైవిధ్యం

**మొత్తంగా చూస్తే, పశ్చిమ బెంగాల్ రాజకీయం ప్రస్తుతం ఒక సంక్లిష్ట దశలోఉంది. ఇది కేవలం అభివృద్ధి సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయం కాదు, ఇక్కడ 'బెంగాలీ అస్తిత్వం' వర్సెస్ 'జాతీయవాదం', 'సెక్యులరిజం వర్సెస్ 'ధ్రువీకరణ' మధ్య నిరంతర యుద్ధంసాగుతోంది. అక్రమవలసలు, సరిహద్దు భద్రత, పారిశ్రామికీకరణ నిరుద్యోగం వంటి అంశా లు ప్రధాన ఎజెండాగా ఉన్నప్పటికీ, అంతిమంగా ప్రజలు నాయకత్వ స్థిరత్వానికి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో తృణమూల్ కాంగ్రెస్ తన అవినీతి మరకలను ఎలా కడుక్కుంటుందో, బిజెపి తన 'బెంగాలీ ముఖచిత్రాన్ని' ఎలా నిర్మించుకుంటుందో చూడాలి. సిద్ధాంతాల నుండి వ్యక్తిగత విమర్శల వరకు, గ్రామసభల నుండి సుప్రీంకోర్టు వరకు బెంగాల్ రాజకీయం ఎప్పుడూ ఒక రణరంగమే. ఈ పోరులో అంతిమ విజేత ఎవరన్నది ప్రజలచైతన్యం మారుతున్న రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. బెంగాల్ ఇచ్చే తీర్పు ఎప్పుడూ దేశరాజకీయాలకు ఒక దిక్సూచిగానే నిలుస్తుంది.**



రామ కిష్టయ్య సంగన భట్ల

భారత రాజకీయ పటంలో పశ్చిమ బెంగాల్ ఒక విలక్షణమైన రాష్ట్రం. ఇక్కడి రాజకీయం కేవలం అధికార మార్పిడికి సంబంధించింది కాదు, అది సంస్కృతి, సిద్ధాంతం పోరాట పటిమల కలయిక. దేశంలోని ఇతర రాష్ట్రాలలో కుల రాజకీయాలు రాజ్యమేలుతుంటే, బెంగాల్‌లోమాత్రం దశాబ్దాల పాటు భావజాల ఆధారిత ఓటింగ్ ధోరణి కొనసాగడం విశేషం. 1977 నుండి 2011 వరకు దాదాపు 34ఏళ్ల పాటు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్ట్) నేతృత్వంలోని ఎడమపక్ష ఫ్రంట్ నిరంతరాయంగా పాలన సాగించడం ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టం. జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్య వంటి ఉద్దండుల నేతృత్వంలో సాగిన ఈసుదీర్ఘ పాలనలో భూసంస్కరణలు, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి విప్లవాత్మక మార్పులు సంభవించినప్పటికీ, అదే పాలన కాలక్రమేణా పారిశ్రామిక స్తబ్దతకు, యువతలో నిరుద్యోగానికి దారితీసింది. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ అనే ఒక ధీర వనిత నాయకత్వంలో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఆవిర్భవించి, బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసింది. బెంగాల్ రాజకీయాల్లో 2011 ఒక చారిత్రాత్మక సంవత్సరం. సింగూర్‌లో టాటా మోటార్స్ నానో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా జరిగిన భూసేకరణఉద్యమం, నందిగ్రామ్‌లో పోలీసు కాల్పుల ఘటనలు ఎడమపక్ష కోటను కూల్చివేసేందుకు పునాదులు వేశాయి. మా, మాటి, మనుష్ (తల్లి, భూమి, ప్రజలు) అనే భావోద్వేగ భరిత నినాదంతో మమతా బెనర్జీ ప్రజల్లోకి వెళ్లారు. సామాన్యుడి గొంతుకగా మారిన ఆమె, పారిశ్రామికీకరణ పేరుతో జరుగుతున్న బలవంతపు భూసేకరణను తీవ్రంగా వ్యతిరేకించి రైతు పక్షపాతిగా ముద్ర వేసుకున్నారు. దీని ఫలితంగా 2011 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించి, మూడు దశాబ్దాల ఎడమపక్ష పాలనకు చరమగీతం పాడింది. ఆ విజయం కేవలం ఒకపార్టీ ఓటమికాదు, బెంగాల్‌లో ఒక యుగపు ముగింపు. కొత్త రాజకీయ శకానికి ప్రారంభం. అప్పటి వరకు నామమాత్రంగా ఉన్న తృణమూల్, ఒక్కసారిగా ప్రధాన శక్తిగా ఎదిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత మమతా బెనర్జీ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే దిశగా అడుగులు వేశారు. 2016 అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆమెపై అనేక విమర్శలు, శారదా చిట్ ఫండ్ వంటి కుంభకోణాల ఆరోపణలు వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆమెను కాపాడాయి. ఆ ఎన్నికల్లో తృణమూల్ 294స్థానాలకు గాను 211 స్థానాలను గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఆ సమయంలో భారతీయ జనతా పార్టీ కేవలం 3స్థానాలకే పరిమితమైనప్పటికీ, లోలోపల హిందూ ఓట్లను సమీకరించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. బెంగాల్ రాజకీయాల్లో అంతవరకు అంతర్లీనంగా ఉన్న మతపరమైన ధ్రువీకరణ క్రమంగా బహిర్గతం కావడం మొదలైంది. ముఖ్యంగా సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసలు, బుజ్జగింపు రాజకీయాలనే అంశాలను బిజెపి తన అస్త్రాలుగా మలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికలు బెంగాల్ రాజకీయాల్లో మరో మలుపు తిరిగాయి. జాతీయ స్థాయిలో మోదీ హవా, బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పెంచుకున్న కేడర్ బలం కలిసి ఆ పార్టీని 18 లోక్‌సభ స్థానాల్లో విజయకేతనం ఎగురవేసేలా చేశాయి. ఓటు శాతం పరంగా తృణమూల్ (43శాతం)



కు దాదాపు దరిదాపుల్లోకి బిజెపి (40శాతం) చేరుకోవడం రాజకీయ విశ్లేషకులను విస్మయానికి గురిచేసింది. ఈ ఫలితం 2021 అసెంబ్లీ ఎన్నికలకు రణక్షేత్రాన్ని సిద్ధంచేసింది. 2021 ఎన్నికలు కేవలం బెంగాల్ ఎన్నికలుగా కాకుండా, జాతీయ స్థాయిలో మోదీ అమిత్ షా ద్వయానికి, మమతా బెనర్జీకి మధ్య జరిగిన అస్తిత్వ పోరాటంగా మారాయి. 'ఖేలా హోబే' (ఆట మొదలైంది) అనే నినాదంతో మమత తన కేడర్‌లో ఉత్సాహం నింపగా, బిజెపి తన సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేసింది. ఫలితంగా తృణమూల్ 213 స్థానాలతో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే, బిజెపి తన స్థానాలను 3 నుండి 77కి పెంచుకుని ప్రధాన ప్రతిపక్షంగా అవతరించడం ఆ పార్టీ ఎదుగుదలకు నిదర్శనం. మరోవైపు, ఒకప్పుడు రాష్ట్రానికి దిక్సూచిగా ఉన్న ఎడమ పక్షాలు, కాంగ్రెస్ సున్నా స్థానాలకు పడిపోవడం బెంగాల్ రాజకీయాలు పూర్తిగా ద్విముఖ పోటీగా మారిపోయాయని స్పష్టం చేశాయి. ప్రస్తుత రాజకీయ స్థితిగతులను విశ్లేషిస్తే, తృణమూల్ కాంగ్రెస్ విజయావకాశాలు ప్రధానంగా మహిళా ఓటర్లపై ఆధారపడి ఉన్నాయి. 'లక్ష్మీ భండార్' (మహిళలకు ఆర్థిక సాయం), 'కన్యాశ్రీ' (బాలికల విద్య), 'సబూజ్ సాథీ' (సైకిళ్ల పంపిణీ)వంటి పథకాలు మమతకు గట్టి ఓటు బ్యాంకును నిర్మించాయి. బెంగాల్ జనాభాలో సుమారు 27 శాతం ఉన్న ముస్లిం ఓటర్లు కూడా అత్యధికంగా తృణమూల్ వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే, పార్టీని అవినీతి ఆరోపణలు వెంటాడుతున్నాయి. పార్థాఛటర్జీ, జ్యోతిప్రియా మల్లిక్ వంటి కీలక నేతలు జైలు పాలు కావడం పార్టీ ప్రతిష్ఠను కొంత దెబ్బతీసింది. అయినప్పటికీ, స్థానిక స్థాయిలో తృణమూల్ కేడర్ బలం, మమతా బెనర్జీ చరిష్మా ఆ పార్టీని పటిష్టంగా ఉంచుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా తృణమూల్ తన పట్టును నిలబెట్టుకోవడం దీనికి నిదర్శనం. భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ ప్రధానంగా హిందూ ఓట్ల ఏకీకరణపై దృష్టి పెట్టింది. ఉత్తర బెంగాల్ మతువావర్గం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో బిజెపికు బలమైన మద్దతు ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయవాదం, తృణమూల్ సర్కారుపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మలుచుకోవాలని ఆ పార్టీ చూస్తోంది. సందేశ్‌ఖాలీ వంటి ఘటనలనుబిజెపి రాజకీయంగా బాగా వాడుకుంది. అయితే, రాష్ట్ర స్థాయిలో మమతకు దీటైన నాయకత్వం లేకపోవడం, స్థానిక కేడర్ మధ్య సమన్వయ లోపం ఆ పార్టీకి పెద్దమైనస్‌గా మారాయి. బెంగాలీ అస్తిత్వం 'బయటి వ్యక్తులు' అనే భావనను తృణమూల్ బలంగా ప్రచారం చేయడంతో బిజెపి ఒక హిందీ భాషా పార్టీ అనే ముద్రను చెరిపి వేసుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. ఎడమపక్షాలు కాంగ్రెస్ పునరుద్ధరణ ప్రయత్నాలు ప్రస్తుతం ప్రాముఖ్యత సంతరించుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు 'మినూ సే' (కొత్త తరం) నాయకత్వాన్ని తెరపైకి తెచ్చాయి. మహ్మద్ సలీం వంటి సీనియర్ నేతలు పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ముస్లిం ఓట్లు తృణమూల్ వైపు, హిందూ ఓట్లు బిజెపి వైపు చీలిపోవడంతో ఈ కూటమికి పట్టు దొరకడం కష్టమవుతోంది. ఒకవేళ వీరు కనీసం 15 నుండి 20 శాతం ఓట్లు సాధించగలిగితే, అది తృణమూల్ కంటే బిజెపికే ఎక్కువ నష్టంకలిగించే అవకాశంఉంది. ఎందుకంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటుగతంలో బిజెపికి వెళ్లగా, ఇప్పుడు అది ఎడమపక్షాల వైపు మళ్లే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, పశ్చిమ బెంగాల్ రాజకీయం ప్రస్తుతం ఒక సంక్లిష్ట దశలోఉంది. ఇది కేవలం అభివృద్ధి సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయం కాదు, ఇక్కడ 'బెంగాలీ అస్తిత్వం' వర్సెస్ 'జాతీయవాదం', 'సెక్యులరిజంఖ వర్సెస్ 'ధ్రువీకరణ' మధ్య నిరంతర యుద్ధంసాగుతోంది. అక్రమవలసలు, సరిహద్దు భద్రత, పారిశ్రామికీకరణ నిరుద్యోగం వంటి అంశాలు ప్రధాన ఎజెండాగా ఉన్నప్పటికీ, అంతిమంగా ప్రజలు నాయకత్వ స్థిరత్వానికి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో తృణమూల్ కాంగ్రెస్ తన అవినీతి మరకలను ఎలా కడుక్కుంటుందో, బిజెపి తన 'బెంగాలీ ముఖచిత్రాన్ని' ఎలా నిర్మించుకుంటుందో చూడాలి. సిద్ధాంతాల నుండి వ్యక్తిగత విమర్శల వరకు, గ్రామసభల నుండి సుప్రీంకోర్టు వరకు బెంగాల్ రాజకీయం ఎప్పుడూ ఒక రణరంగమే. ఈ పోరులో అంతిమ విజేత ఎవరన్నది ప్రజలచైతన్యం మారుతున్న రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. బెంగాల్ ఇచ్చే తీర్పుఎప్పుడూ దేశరాజకీయాలకు ఒక దిక్సూచిగానే నిలుస్తుంది. ●

# భానుడి భగభగతో జనం విలవిలా..

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది వేసవి భానుడు భగభగలాడుతున్నాడు. ఏప్రిల్ మొదలవగానే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పగటి వేళల్లో రహదారులపై నడవడం సాహసంగా మారింది. ఉదయం 10 గంటల నుంచే ఎండలు తీవ్రంగా మండిపోతుండగా, మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల మధ్య బయటకు రావడం ప్రమాదకరంగా మారింది. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలందరూ వేడి అలలతో పోరాడుతున్నారు. ఈ తీవ్ర ఎండల ప్రభావం కేవలం అసౌకర్యానికి పరిమితం కాలేదు. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది. హీట్ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనిచేసే కూలీలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. నీరసం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు సాధారణమైపోయాయి. ఆసుపత్రుల్లో హీట్ సంబంధిత సమస్యలతో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వాతావరణ మార్పులే ఈ పరిస్థితికి ప్రధానకారణమని నిపుణులు చెబుతున్నారు. గత దశాబ్దంతో పోలిస్తే ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. చెట్ల కొరత, కాంక్రీట్ నిర్మాణాల పెరుగుదల, నగరీకరణ కలిసి 'హీట్ ఐలాండ్ ఎఫెక్ట్'ను పెంచుతున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో ఉష్ణోగ్రతలు సాధారణానికి మించి నమోదవుతున్నాయి. ఈ పరిణామం మన అభివృద్ధి నమూనాపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇంకా ఒక ముఖ్య అంశం నీటి కొరత. వేసవికాలం మొదలైతేనే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తుతోంది. చెరువులు ఎండిపోతున్నాయి. బోర్లు ఎండిపోవడంతో ప్రజలు నీటి కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. నగరాల్లో కూడా నీటి సరఫరా కుదేలవుతోంది. ఈ పరిస్థితి భవిష్యత్తులో మరింత తీవ్రమవుతుందనే ఆందోళన వ్యక్త



మవుతోంది. వేసవి తీవ్రత విద్యావ్యవస్థపై కూడాప్రభావం చూపుతోంది. పాఠశాలల టైమింగ్స్ మార్చాల్సి వస్తోంది. కొన్ని చోట్ల ముందుగానే సెలవులు ప్రకటిస్తున్నారు. విద్యార్థులు ఎండలో ప్రయాణించడం కష్టంగా మారుతోంది. అదే సమయంలో కూలీలు, కార్మికులు పని గంటలు తగ్గించుకోవాల్సి వస్తోంది. ఇది వారి ఆదాయంపై ప్రభావం చూపుతోంది. వ్యవసాయ రంగం కూడా ఈ వేడి ప్రభావానికి అతీతం కాదు. భూమి తేమ తగ్గిపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి. నీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలంలో పశువుల కోసం గడ్డి, నీటి సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాల బాధ్యత మరింతపెరుగుతుంది. తాగునీటి సరఫరా, కూలీలకు మధ్యాహ్నం పని విరామం, హీట్ అలర్ట్స్ జారీ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. అవసరమైతే 'హీట్ యాక్షన్ ప్లాన్' అమలు చేయాలి. కొన్నినగరాల్లో ఇప్పటికే ఈవిధానం అమలులో ఉన్నప్పటికీ, అది గ్రామాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉంది. అయితే, సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రజల చేతుల్లోనే ఉంది. చెట్ల పెంపకం అత్యవసరం. ప్రతి ఇంటి వద్ద, ప్రతి కాలనీలో చెట్లు నాటాలి. నీటి వనరులను కాపాడాలి. వర్షపు నీటిని సేకరించే విధానాలను అమలు చేయాలి. పర్యావరణాన్ని రక్షించడంద్వారా మాత్రమే ఈవేడి తీవ్రతనుతగ్గించవచ్చు. ఇక వ్యక్తిగతంగా కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యాహ్నం బయటకు వెళ్లడం నివారించాలి. ఎక్కువగా నీరు తాగాలి. లైట్ ఫుడ్ తీసుకోవాలి. తలపై కవర్ చేసుకోవాలి. పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. చిన్న చిన్నజాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించగలవు. మొత్తానికి, 'సమ్మర్ సలసల.. భానుడు భగభగ" అనేది కేవలం కవితాత్మక వాక్యం కాదు ఇది మన వాస్తవ పరిస్థితి. ప్రకృతిని నిర్లక్ష్యం చేసిన ఫలితాన్ని ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. ఈవేడి తరంగాలు మనకు ఒక హెచ్చరిక. ఇప్పటికైనా మన జీవనశైలిని, అభివృద్ధి విధానాన్నిమార్చుకోకపోతే భవిష్యత్తుమరింత భయానకంగా మారేప్రమాదం ఉంది. ●

# రూపాయిపై పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావం

డాక్టర్. పి.ఎస్. చారి

అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎమ్ఎఫ్)వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ ఏప్రిల్ 2026 ప్రకారం, నామమాత్ర స్థూల దేశీయ ఉత్పత్తి(జిడిపి)ఆధారంగా ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థికవ్యవస్థల ర్యాంకింగ్స్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. నాల్గవ స్థానంలో ఉన్న భారతదేశం 4.15 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక పరిమాణంతో ఆరో స్థానానికి దిగజారింది. ముఖ్యకారణం రూపాయి విలువ తగ్గుదల. రూపాయి విలువ పడిపోవడం వల్ల భారత స్థూల దేశీయ ఉత్పత్తిని అమెరికన్‌డాలర్లలో లెక్కించినప్పుడు దాని విలువతగ్గింది. ఉదాహరణకు, ఒక అమెరికన్ డాలర్‌కు 83 నుండి 86కు రూపాయి బలహీనపడితే, డాలర్లలో స్థూల దేశీయ ఉత్పత్తి విలువ తగ్గుతుంది. రెండవది, యునైటెడ్ కింగ్‌డమ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకోవడం వల్ల తాత్కాలికంగా భారత్‌ను అధిగమించింది. మూడవది, స్థూల దేశీయఉత్పత్తివిలువ లెక్కల్లో మార్పులు, మారకపు విలువల హెచ్చుతగ్గులు కూడా ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపించాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు సుమారు 30-32ట్రిలియన్ డాలర్లు, చైనా19-21 ట్రిలియన్ డాలర్లు, జర్మనీ 5 ట్రిలియన్ డాలర్లు, జపాన్ 4.3-4.5 ట్రిలియన్‌డాలర్లు, యునైటెడ్ కింగ్‌డమ్ 4.2-4.3 ట్రిలియన్‌డాలర్లతో ఆర్థిక పరిమాణంతోభారత్ కంటే ముందున్నాయి. అయినప్పటికీ, భారతదేశం 2026-27లో 6.5 నిజమైన స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి అంచనాతో ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. 2028 నాటికి మళ్లీ నాల్గవ స్థానాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది. అలాగే 2031 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అంచనా వేయబడుతోంది. పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావం భారతదేశం వంటి దిగుమతి దేశాలపై ఒత్తిడికి కారణమైంది. ఎందుకంటే భారతదేశం తన ముడి చమురు అవసరాలలో దాదాపు 85 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది, అందులో ఎక్కువ భాగం దాదాపు 50-55 శాతం పశ్చిమ ఆసియా ప్రాంతంతో సంబంధం కలిగి ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ముడి చమురు ధరలు కొన్ని సందర్భాల్లో బ్యారెల్‌కు 110 డాలర్ల కంటే ఎక్కువకు చేరాయి. దీని వల్ల భారతదేశ దిగుమతి బిల్లు పెరిగింది. చమురు ధరల పెరుగుదల వల్లపెట్రోల్, డీజిల్, రవాణా, ఉత్పత్తి వ్యయాలు పెరిగి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఏర్పడ్డాయి. ఇటీవల కొన్ని నెలలలో భారత రిటైల్ ద్రవ్యోల్బణం సుమారు 5 శాతంవద్ద కొనసాగింది, దీనిపై ఇంధన వ్యయాల ప్రభావం కొంత ఉంది. అధిక దిగుమతి బిల్లు వల్ల ప్రస్తుత ఖాతా లోటు పెరిగి రూపాయిపై ఒత్తిడి పెరిగింది. రూపాయి ఒక అమెరికన్ డాలర్‌కు రూ.84-రూ.86 మధ్య ట్రేడ్ కావడంతో దిగుమతులు మరింత ఖరీదయ్యాయి. ఎర్రసముద్ర మార్గాల్లో రవాణా అంతరాయాల కారణంగా భారత ఎగుమతులు, దిగుమతులపై సరుకు రవాణా, బీమా ఖర్చులు పెరిగాయి. రసాయనాలు, విమానయానం, ఎరువులు, లాజిస్టిక్స్ రంగాలు పెరిగిన ముడి పదార్థాల ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ప్రపంచ అనిశ్చితి కారణంగా ఆర్థిక మార్కెట్లలో కూడా అస్థిరత ఏర్పడి, సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు నష్టాలను ఎదుర్కొన్నాయి. భారతదేశ ఎరువుల దిగుమతుల్లో దాదాపు63శాతం గల్ఫ్ దేశాల నుంచే వస్తాయి. దీని వల్ల వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు పెరిగాయి. పశ్చిమ ఆసియాలో సుమారు 9.37 మిలియన్ల భారతీయ కార్మికులు పనిచేస్తున్నారు. కాబట్టి యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే ఉపాధి ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. పశ్చిమ ఆసియా యుద్ధ సమయంలో భారత రూపాయి విలువ తగ్గడం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్ద ప్రభావం చూపుతుంది, ఎందుకంటే భారత్ ముఖ్యంగా ముడి చమురు వంటి దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉంది. భారత అవసరమైన ముడి చమురులో సుమారు 85 శాతందిగుమతి చేసుకుంటుంది. 2026 ఏప్రిల్‌లో రూపాయి విలువ ఒక్క అమెరికన్ డాలర్‌కు సుమారు రూ. 95.21 వరకు పడిపోయి, తరువాత ఆర్బీఐ జోక్యంతో కొంత మేర కోలుకుంది. యుద్ధ ఉద్రిక్త తల కారణంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 97- 103డాలర్ వరకు పెరిగి, భారత దిగుమతి భారం పెరిగింది. రూపాయి బలహీనపడటం వల్ల పెట్రోలియం, ఎరువులు, వంటనూనెలు, ఎలక్ట్రానిక్స్, యంత్రాలు, రసాయనాలు వంటి దిగుమతులు ఖరీదవుతాయి. రూపాయివిలువ తగ్గుదల, పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావాన్ని భారత ఆర్థిక వ్యవస్థపై తగ్గించడానికి, భారత్ పలు చర్యలు తీసుకోవాలి. భారతదేశం తన ముడి చమురు అవసరాలలో దాదాపు 85 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. అందులో 50శాతం కంటే ఎక్కువ సంప్రదాయంగా పశ్చిమ ఆసియా నుంచే వస్తోంది. కాబట్టి రష్యా, అమెరికా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల నుంచి చమురు కొనుగోళ్లు పెంచడం ద్వారా సరఫరా ప్రమాదాన్ని తగ్గించవచ్చు. పునరుత్పాదక ఇంధన విస్తరణ చాలా అవసరం. 2030నాటికి 500 గిగావాట్ల నాన్‌ఫాసిల్ ఫ్యూయల్ సామర్థ్య లక్ష్యాన్ని సాధించడం ద్వారా చమురుపై ఆధారాన్ని తగ్గించవచ్చు. ప్రస్తుతం ఉన్న సుమారు 5.3 మిలియన్ టన్నుల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను మరింత పెంచితే సరఫరా షాక్‌ల సమయంలో ఉపయోగపడుతుంది. ఎగుమతులను ప్రోత్సహించడం కూడా ముఖ్యం. రూపాయి ఆధారిత వాణిజ్య చెల్లింపులను ప్రోత్సహించడం ద్వారా అమెరికన్ డాలర్‌పై ఆధారాన్ని తగ్గించవచ్చు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 640 బిలియన్ కంటే ఎక్కువ విదేశీ మారక నిల్వలను ఉపయోగించి కరెన్సీ స్థిరత్వాన్ని కాపాడాలి. ●

మాటల్లో గల వాస్తవాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 80 పేజీలు: 10+4 వెల: 6.50



ఒటిటి విడుదలలో నిర్మాతలు, థియేటర్ల రగడ 8లో

కాళేశ్వర క్షేత్రం తిరిగి నిర్మాణానికి అంకురార్పణ 9లో




సోమవారం జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ సిఎం కెసిఆర్





సోమవారం నస్తూర్‌పల్లిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి, హాజరైన ప్రజానీకం

# హైడ్రా తీసేస్తా



సోమవారం జగిత్యాల బహిరంగసభలో జీవన్‌రెడ్డికి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కెసిఆర్

## అధికారంలోకి రాగానే మొదటి సంతకం అదే..

## మూసీ ప్రక్షాళన పేరిట భూముల దందా

## తెలంగాణ పునరుజ్జీవ యజ్ఞం ప్రారంభిస్తాం

## రాష్ట్రంలో నిబద్ధతగల నేత జీవన్‌రెడ్డి


## రాష్ట్ర సంక్షేమానికి ఇక ఇద్దరం అన్నదమ్ముల్లా పని చేస్తాం: మాజీ సిఎం కెసిఆర్

## జీవన్ రెడ్డికి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కెసిఆర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలో పరిపాలన అధ్వాన్నంగా మారిందని తెలంగాణ పునర్జీవ యజ్ఞం ప్రారంభించి పోరాటం చేయాల్సిందేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద గ్రౌండ్ లో సోమవారం ప్రజా

>>6

# రా..తేల్చుకుందాం



సోమవారం బహిరంగసభలో రెండో విడత రైతు భరోసా నిధులను బటన్ నొక్కి విడుదల చేస్తున్న సిఎం రేవంత్, చిత్రంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు

## తెలంగాణలో మళ్లీ గడీల పాలనరాదు..

## పేదలకు గూడులో కెసిఆర్ పూర్తిగా విఫలం

## కాంగ్రెస్ ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు మంజూరు

## జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే ప్రజాపాలన పోవాలా?

## 21వేల కోట్ల రైతు రుణ మాఫీ మా ఘనత కాదా?

## నస్తూర్‌పల్లి బహిరంగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

## రెండో విడత రైతుభరోసా నిధులు విడుదల చేసిన సిఎం

**కాటారం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** 'రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి కేవలం నినాదం మాత్రమే కాదు.. అది మా విధానం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండో విడత 'రైతు భరోసా' నిధులను బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఘాటుగా స్పందించారు. 'ప్రజా పాలన పోవాలి..పాపాల భైరవుడు రావాలని జీవన్ రెడ్డి అంటున్నారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వనంత మా

>>6



# రెండో విడత చర్చలకు ఇరాన్ 'నో'

## అమెరికా చిత్తశుద్ధిలేని సముద్రపు దొంగ అని ఆరోపణ

**టెహ్రాన్; ఏప్రిల్ 20:** ఇరాన్‌తో రెండో విడత చర్చల కోసం జేడీ వాన్స్ బృందం ఇస్లామాబాద్ చేరుకుంటుందని ట్రంప్ ప్రకటించినా ఇరాన్ మాత్రం నిరాకరించింది. చర్చల వాతావరణానికి తగ్గట్లుగా పాకిస్థాన్ కూడా ఇస్లామాబాద్‌లో తీవ్ర ఆంక్షలు విధించింది. రాజధానిలోకి ఎవరూ రాకుండా అన్ని రహదారులు మూసేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే అమెరికాతో చర్చలు జరిపేందుకు ఇరాన్ నిరాకరించింది. అమెరికాకు చిత్తశుద్ధి లేదని సముద్ర దొంగ అని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అమెరికాతో చర్చలకు భవిష్యత్ ప్రణాళికలు ఏమీ లేవని తేల్చి చెప్పింది. ఇరాన్‌పై నిందలు వేసి ఆటలాడుతోందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఆరోపించారు. వివాదాన్ని పరిష్కరించడంలో అమెరికాకు చిత్తశుద్ధి లేదని నిందించారు. వారు సానుకూల పాత్ర పోషించడానికి బదులుగా ఈ ఆట కొనసాగిస్తోందన్నారు. అమెరికన్లు నిజం చెబుతారని మనం ఆశించలేము. వారు ఎల్లప్పుడూ మమ్మల్ని నిందిస్తూనే ఉంటారని ప్రతినిధి అన్నారు. యురేనియం శుద్ధి అప్పగించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఒప్పందం జరిగితే

>>6

# 3 రోజులు ఇంకా వడగళ్ల వానలు

## 5 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్, ఎప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెల 27 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. మంగళవారం ఉదయం 8.30 వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వడగళ్ల వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారి చేసింది. బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగుతుండటంతో గాలిలోని విచ్ఛిన్నత కారణంగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అయితే వర్షాలతోపాటు ఎండల తీవ్రత కూడా కొనసాగునుంది. ఇక రానున్న మూడు నాలుగు రోజుల పాటు భిన్నమైన వాతావరణ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొంటుందని వాతావరణశాఖ అంచనా వేసింది. కామారెడ్డి, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలో వడగండ్ల వర్షం

>>6

# జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల హవా

## 10 మందికి 100 పర్సంటైల్

## తెలంగాణ నుంచి ఐదుగురు, ఎపి నుంచి మరో ఐదుగురు

## సెషన్-2 ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఏ

## మే 17న అడ్వాన్స్‌డ్ పరీక్ష

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:** దేశంలోని ఎన్ఐటీ, ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ (జేఈఈ) మెయిన్ సెషన్-2 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధికంగా 10 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. తెలంగాణ నుంచి ఐదుగురు, ఆంధ్రప్రదేశ్ నుంచి మరో ఐదుగురు 100 పర్సంటైల్ సాధించారు. మొత్తం 26 మంది 100 పర్సంటైల్ సాధించారు. జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలు ఈ నెల2 నుంచి 8 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. సెషన్-2కి 11,10,904 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 10,34,330 మంది పరీక్షలకు హాజరయ్యారు. సెషన్-2కి సంబంధించిన ప్రాథమిక కీని

>>6

# 'సీతారామ'పూర్తి చేస్తాం



## హరీష్ రావుకు బిఆర్ఎస్‌లో తన స్థాయి ఏమిటో తెలియని ఆందోళన

## మీడియాతో మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో తన స్థాయి ఏమిటో తెలియక కాలేశ్వరరావు అనే హరీష్ రావు ఖమ్మంలో పిచ్చిప్రేలాపనలు పేలాడని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి తో బి ఆర్ఎస్ లో తగిన ప్రాధాన్యం లేక హరీష్ రావు మెంటల్ బ్యాలెన్స్ తప్పడని తుమ్మల పేర్కొన్నారు. అవినీతి, భూ కబ్జాలు గురించి నీతులు చెప్పే హరీష్ రావు తాను మీటింగ్ పెట్టింది భూకబ్జా కోరుల స్థలంలోనే అనే విషయాన్ని మర్చిపోయాడని అన్నారు. హరీష్ రావుకి సొంత పార్టీలో రాజకీయ భవిష్య త్తు లేదన్నారు. కబ్జాదారులను, అవినీతి కాంట్రాక్టర్లను పక్కన పెట్టుకొని హరీష్ రావు నీతులు చెబుతున్నాడని పేర్కొన్నారు. సిగ్గులేకుండా ఏ ముఖం పెట్టుకొని మళ్లీ అధికారంలోకి వస్తామని చెబుతున్నారని తుమ్మల ప్రశ్నించారు. రుణ మాఫీ పై మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావుకు లేదని తుమ్మల తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒకేసారి రెండు లక్షల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్నిదని తుమ్మల పేర్కొన్నారు. బి ఆర్ఎస్ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. కబ్జాలు,కమిషన్ల విషయంలో దేశంలోనే ఏ పార్టీకి లేని చరిత్ర బిఆర్ఎస్‌కు ఉందని అన్నారు.సీతారామ ప్రాజెక్టు గురించి గొప్పగా చెబుతున్నారు కానీ మీపాలనలోనే పడావు పడేశారని తుమ్మలు తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతులు లేకుండా కమిషన్ల కోసం ప్రాజెక్టు ను నిరక్ష్యం చేశారని అన్నారు. 1350 కోట్లను మంజూరు చేసిన మీ ప్రభుత్వం కేవలం 8000 కోట్ల పనులను మాత్రమే చేయడం జరిగిందని అవి కూడా కమిషన్లు వచ్చే పనులను మాత్రమే పూర్తిచేసి మిగిలినా పనులను పక్కకు నెట్టారని తుమ్మల ఆరోపించారు. బి ఆర్ఎస్ పాలనలో నిలిచిన సీతారామ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తున్నామన్నారు. తాను సిద్దిపేటకు వస్తానని రైతంగా శ్రేయస్సుకోసం స్టేటస్‌లో పెట్టిన పామాయిల్ ఫ్యాక్టరీపై చర్చకు సిద్ధమని తుమ్మల వ్యాఖ్యానించారు.

>>6

# నేతాజీపై ఇంకెన్ని పిటిషన్లు?

## సుప్రీం సిజె సూర్యకాంత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌కు సంబంధించిన చారిత్రక అంశాలపై పదేపదే ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భారత స్వాతంత్ర్యం నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) వల్లే సాధ్యమైందని ప్రకటించాలని, ఆయనకు జాతీయ పుత్రుడు హోదా ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సోమవారం కొట్టివేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్ పినాక్‌పాణి మొహంతి గతంలోనూ ఇదే తరహా పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయనపై తీవ్ర ఆగ్రహం

>>6

# తడారుతున్న పంట పొలాలు



## రాష్ట్రంలో అడుగంటిన భూగర్భ జలాలు

## వరి పొలానికి ట్యాంకర్లతో నీరు సరఫరా

## ఒక్కో ట్యాంకర్‌కు రూ.15వేలు వెచ్చిస్తున్న రైతులు

## రంగారెడ్డి, కరీంనగర్, జనగామ, మహబూబ్ నగర్ జిల్లాల్లో సాగునీటికి కటకట

**హైదరాబాద్,ఎప్రిల్ 20, ప్రభాతవార్త:** సాగునీటి కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. తీవ్రమైన ఎండల కారణంగా భూగర్భ జలమట్టం పాతాళానికి పడిపోయింది. దీంతో చేతికొచ్చే దశలో ఉన్న పంటను కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు నానా కష్టాలు పడుతున్నారు. వనపర్తి, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, జడ్చర్ల తదితర జిల్లాల్లో వేలాది ఎకరాల వరి పంట సాగునీటి కొరతతో ఎండిపోయే పరిస్థితికి చేరుకుంది. భూగర్భజలాలు అడుగంటిపోయి బావులు, బోర్లు ఎండిపోవడంతో కోతకొచ్చిన వరి పంటను కాపాడుకోవడానికి రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పొలాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా భూగర్భ జలమట్టం సగటున 11 నుండి 13మీటర్ల దిగువకు పడిపోయింది. ప్రధానంగా రంగారెడ్డి జిల్లా కుర్మిద్ద, నానక్ నగర్, మంతన్ గౌరెల్లి, నల్లవెల్లి తదితర గ్రామాల్లో చేతికొచ్చే దశలో ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతులు వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుండడం రాష్రంలో సాగునీటి కొరతకు అద్దం పడుతోంది. ఒక్కో ట్యాంకర్‌కు రూ.1000కి పైగా చెల్లిస్తూ వరి, కూరగాయలు తదితర పంటలను రక్షి ంచుకోవడానికి రైతులు లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఒక్కో ట్యాంకర్ నీటికి రూ. 1000 నుంచి రూ. 1500 వరకు ఖర్చు అవుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో ఒక రైతు తన పంటను కాపాడుకోవడానికి ప్రతిరోజూ 10ట్యాంకర్ల నీటిని ఉపయోగించాల్సిరావడం గమనార్హం. ఇక ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించుకునే ఆర్థిక స్థోమత లేని రైతులు వరి పంటను పశువులకు మేతగా వదిలే స్తున్నారు. ఇక జనగామ జిల్లాలో భూ గర్భ జలాలు అడుగంటి పోవడంతో పంటను కాపాడుకునేందుకు, కనీసం పెట్టిన పెట్టుబడినైనా దక్కించుకునేందుకు జిల్లాలోని అంకుషాపురం రైతులు ట్యాంకర్ల ద్వారా వరి పంటకు నీటిని

>>6



# లోయలో పడిన బస్సు 21 మంది మృతి

## ఉదంపూర్‌లో దుర్ఘటన

**శ్రీనగర్, ఏప్రిల్ 20:** జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్ రూట్‌లో వెళుతున్న ఓ బస్సు లోయలో పడింది. ఈ విషాదకర ఘటనలో దాదాపు 21 మంది మృతి చెందగా చాలా మందికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులుతెలిపారు. రామ్‌నగర్ నుంచి ఉధం పూర్ వెళుతుండగా మధ్యలో

>>6



సోమవారం జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగసభలో మాజీ సిఎం కెసిఆర్‌తో పాటు పాల్గొన్న మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యేలు సంజయ్, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు

# హైడ్రా తీసేస్తా

>> ఆశీర్వాద భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాజీ మంత్రి జీవన్ రెడ్డి నీ బిఆర్ఎస్ కండువా కాఫీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా నాయకుడు నిబద్ధతగల వ్యక్తి మాజీ మంత్రి జీవన్ రెడ్డి అని ఇద్దరం పార్టీలు వేరైనా అభివృద్ధికై ప్రజల సంక్షేమానికై పని చేసే వాళ్లమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కరీంనగర్లో సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కమ్మునూరు కలమడుగు నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు జీవన్ రెడ్డి మొదట సమితి అధ్యక్షునిగా పనిచేసే ఎమ్మెల్యేగా మంత్రిగా ఎమ్మెల్సీ గా పనిచేశాడని తన రాజకీయ జీవితంలో ప్రజాసేవే తప్ప వేరే ఆలోచన ఉండదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమం కోసం ఇద్దరం అన్నదమ్ముల వలె పని చేయాలని నిర్ణయించుకున్నామని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాల తో పాటు కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా తో పాటు తన సేవలు రాష్ట్ర స్థాయిలో వినియోగించుకుంటామని పేర్కొన్నారు తెలంగాణ ఏర్పాటు కాకముందు ఈ ప్రాంతం నుండి దుబాయ్ మస్కట్టు వలసలు పోయే వారని కొన్ని ప్రాంతాలలో గంజి కేంద్రాలు ఏర్పాటు చేసి తెలంగాణ ప్రాంతాన్ని అవమానపరిచే వారిని పేర్కొన్నారుతెలంగాణ ఏర్పాటులో శక్తి వంచన లేకుండా కృషి చేశానని తెలంగాణ వచ్చాక చెరువులు అభివృద్ధితోపాటు మిషన్ భగీరథ 24 గంటల కరెంటు నీరు అందజేశామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని గత కాంగ్రెస్ తెలంగాణ ఇస్తానని మొదట మోసం చేసిందని అనంతరం తెలంగాణ వచ్చుడు కేసీఆర్ చచ్చుడు అంటూ దీక్ష చేపట్టడంతో కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఏర్పాటు చేయడానికి ఒప్పుకుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మేధావులు తో సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పేర్కొన్నారు. గత ఎన్నికలలో ఆలోచించి ఓట్లు వేయాలని తెలుపగా కొందరు నమ్మి కాంగ్రెస్కు ఓట్లు వేశారని 6 గ్యారంటీలు 420 హామీ లేచి ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా నెరవేర్చడంలేదని మండిపడ్డాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు రైతులకు యూరియా కష్టాలు, విద్యార్థులు స్కాలర్షిప్లు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు రామ్ రామ్ చేసిందని దళిత బంధు జై భీమ్ కొట్టిందని మహాలక్ష్మి పథకం ఆగమైందని తులం బంగారం ఎక్కడో పోయిందని పేర్కొన్నారు రైతులు యూరియా బస్తాల కోసం లైన్లో చెప్పులు పెట్టి నిరీక్షిస్తున్నారా అని యాప్ లన్ని రైతులను చెప్పులరిగేలా దుకాణాల చుట్టూ తినిపించుకోవడం సమంజసం కాదన్నారు జగిత్యాలలో కేసీఆర్ మీటింగ్ పెడితే రైతుబంధు వేశారని మరో కాడ మీటింగ్ పెడితే మరోసారి రైతుబంధు వేస్తారని ఇలా సభలు పెట్టినప్పుడల్లా రైతు బంధు వేయడం ఏమిటని మండిపడ్డాడు గత బి ఆర్ ఎస్ పాలెంలో 73 వేల కోట్ల డబ్బు రైతుబంధు కింద రైతులకు వేయడం జరిగిందని పేర్కొన్నారు రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ ఆగమాగం అయిందని భూములకు రేట్లు లేకుండా పోయాయని ఈరోజు భూములు కొనేవాడు లేకుండా పోయాడని మొక్కలు కొనడం లేదు వడ్లు కొనడం లేదు ప్రభుత్వం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు ఇచ్చామని పేర్కొన్నారు ఎవరి మాట్లాడించిన ప్రభుత్వం సక్రమంగా పనిచేయడం లేదని పేర్కొంటున్నారని సింగరేణిని ఆగం చేశారని విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వడం లేదని ప్రతి ఒక్కరు అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. అన్ని స్కాములు దోపిడీలు జరుగుతున్నాయని రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అవినీతి అరాచకాలు పెరిగిపోయాయి అని పేర్కొన్నారు గత బి ఆర్ ఎస్ పాలనలో ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు 24 గంటల విద్యుత్ పల్లె ప్రకృతి వనాలు రైతు భవనాలు ఏర్పాటు చేశామని ఇప్పుడు అవి పనికి రాకుండా చేశారని మండిపడ్డాడు గ్రామపంచాయతీలలో డబ్బులు లేకుండా చేశారని మున్సిపాలిటీలలో మురికి కూపాలుగా మారాయని బిఆర్ఎస్ రావాలి కాంగ్రెస్ పోవాలి అంటూ జీవన్ రెడ్డి నినాదం సరైనదేనని పేర్కొన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పని తీరు మరి అద్వానంగా ఉన్నదని ప్రజలు పూర్తి అ వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు హైడ్రా పేరుతో జనాలను ఆగం చేస్తున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రాను తొలి సంతకం పెట్టి తొలగిస్తామని పేర్కొన్నారు. మూసి ప్రక్షాళన చేస్తామంటూ భూముల దందా చేస్తున్నారని ఇది సమంజసం కాదన్నారు. వరద ఒక కాల్వకు కరెంటు మోటార్లు పెడితే కేసులు పెట్టారని టిఆర్ఎస్ ప్రభుత్వంలో అవన్నీ ఎత్తివేసామని పేర్కొన్నారు బీడీ కార్మికులకు పింఛన్లు ఇవ్వడం లేదని మహిళలకు నూతన పింఛన్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు తెలంగాణ పునర్జీవయ్య గేమ్ ప్రారంభించామని పోరాటం చేయాల్సిందేనని పేర్కొన్నారు రాష్ట్రంలో కూల్చివేతలు కాల్చివేతలు పోలీస్ దాడులు ఎక్కువ అయ్యాయని ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తారని పేర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని అనుకున్నాము కానీ తిరోగమనంగా రెండున్నర సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన అధ్వానంగా ఉన్నదని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు కేసీఆర్ తో కలిసి పనిచేయడం ఆనందంగా భావిస్తున్నానని తెలంగాణ అభివృద్ధిలో ఇద్దరు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని విద్యుత్తు నీళ్లు రోడ్లు అభివృద్ధి ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ మహా మేధావి అని తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ మించిన నాయకుడు ఇప్పటికీ లేరని టిఆర్ఎస్ పార్టీని తెలంగాణతో పాటు జాతీయస్థాయిలో తన ముద్ర వేసుకున్న నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ ఎల్ రమణ ఎమ్మెల్యేలు సంజయ్ గంగుల కమలాకర్ కౌశిక్ రెడ్డి వల్ల రాజేశ్వర్ రెడ్డి తుల ఉమా ధావసంతా సురేష్ పాల్గొన్నారు.

# బసవేశ్వర బోధనలు నేటికి మార్గదర్శకం: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్20:** తత్వవేత్త, సామాజిక సంస్కర్త మహాత్మ బసవేశ్వర (బసవన్న) జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమానత్వం, సత్యం, న్యాయం వంటి మహోన్నత విలువలను మన జీవన విధానంగా మార్చాలని బోధించిన మహానుభావుడు బసవన్న అని చెప్పారు. 'కష్టపడి పనిచేయడమే నిజమైన భక్తి' అనే ఆయన సందేశం నేటికీ మార్గదర్శకం. కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వం, మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలను నిజం చేసుకుందాం' అని పేర్కొన్నారు.

# 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్20:** రాష్ట్ర కేబినెట్ సమావేశం ఈనెల 23వ తేదీన జరుగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో భాగంగా పలు అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు (99 రోజులు), రోహిత్ వేముల చట్టం, ఇద్దరు ఎమ్మెల్సీ (కోదండరాం, అజహారుద్దీన్) పేర్లను మరోసారి గవర్నర్‌కు పంపడం, తుమ్మిడిహెట్టి డిపిఆర్‌పై చర్చతో పాటు భూముల మార్కెట్ వాల్యూ పెంపు, మద్యం ధరల పెంపు గురించి మంత్రివర్గ భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్టుగా సమాచారం.

# బిజెపి వల్లే మణిపూర్ మంటలు

## - అక్కడి మైతీ, కుకీతెగల ఘర్షణకు ఆజ్యం పోసింది బిజెపియే..

## - తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ

**కన్యాకుమారి, ఏప్రిల్ 20:** మణిపూర్‌ను బీజేపీ మంటల్లోకి నెట్టిందని, అక్కడి మైయిటీ, కుకీ తెగల మధ్య ఘర్షణలకు అధికార పార్టీనే కారణమని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. మణిపుర్‌లో తలెత్తిన తాజా ఉద్రిక్తతలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ తప్పుపట్టారు. తమిళనాడులోని కలచేల్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మణిపుర్ ప్రశాంతంగా ఉండే రాష్ట్రమని, అక్కడ మంటపెట్టారని, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ పౌరయుద్ధం జరుగుతూనే ఉందని అన్నారు. మణిపుర్‌లోని ట్రోంగ్లావోబి ఆవాంగ్ లీకై ప్రాంతలో ఈనెల 7న జరిగిన మిలిటెంట్ దాడిలో ఐదేళ్ల బాలుడు, 5 నెలల చిన్నారి మరణించడంతో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. జనం ఆగ్రహంతో ప్రధాన రోడ్లను దిగ్బంధించారు. పలుచోట్ల హింసకు దిగారు. భద్రతా బలగాలు టియర్ గ్యాస్, స్మోక్ బాంబులతో ఆందోళనకారులను చెదరగొట్టారు. మణిపుర్ తరహాలోనే అన్ని రాష్ట్రాల్లో అధికారం గుప్పిట్లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలన్నదే బీజేపీ ఉద్దేశమని రాహుల్ అన్నారు. తమిళనాడులోనూ ఇప్పుడు అన్నాడీఎంకేను కంట్రోల్‌లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలనుకుంటోందని ఆరోపించారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అధికారాన్ని చేజిక్కించుకోవడం, ఢిల్లీ నుంచి పాలించడం బీజేపీ పని.

# రా.. తేల్చుకుందాం

>> త్రాన ప్రజా పాలన పోవాలా..?' అని ప్రశ్నించారు. ప్రజలు గడీల పాలనను అసహించుకుని, ప్రజాస్వామ్యబద్ధమైన కాంగ్రెస్ పాలనను తెచ్చుకున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రజా పాలన ఎందుకు పోవాలో జీవన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'కేసీఆర్ తన హయాంలో 20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ, కనీసం 20 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు. పేదలకు గూడు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మా ప్రభుత్వం ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఇవన్నీ చేస్తున్నందుకే మా ప్రభుత్వం పోవాలని కోరుకుంటున్నారా..?' అని నిలదీశారు. తెలంగాణలో మళ్లీ గడీల పాలన రాదని, తమ ప్రభుత్వం కొద్దిమందికి ఊడిగం చేసే ప్రభుత్వం కాదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. రైతుల సంక్షేమం కోసం, పేదల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వంశీకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో రైతులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



ములుగుజిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కలకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్

# తెలుగు విద్యార్థుల హవా

>> ఈ నెల 11న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఫైనల్ కీతోపాటు తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) సోమవారం విడుదల చేసింది. రెండు విడతల్లో కలిపి 16,04,854 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 15,38,468 మంది పరీక్షలకు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన వారు 26 మంది ఉండగా.. వారిలో 10 మంది తెలుగు విద్యార్థులే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం ఎన్‌టిఏ ఫైనల్ ఆన్సర్ కీని విడుదల చేసి, సాయంత్రం ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్ వివరాలతో ఎన్‌టిఏ వెబ్‌సైట్‌లో స్కోర్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించింది. 100 పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థుల్లో తెలంగాణ నుంచి మంతా శివ కామేశ్, డి. భవితేష్ రెడ్డి, సాయి రిత్విక్ రెడ్డి, వివాన్ శరద్ మహిష్వరి, రిషి ప్రేమ్‌నాథ్ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి జొన్నల రోషన్ మణిదీప్ రెడ్డి, నరేంద్ర బాబు గారి మహిత్, తుంగ దుర్గ సుప్రభాత్,పసల మోహిత్, బిజ్జం వెంకట చంద్ర శేఖర్ రెడ్డి ఉన్నారు. జేఈఈ మెయిన్ రెండు సెషన్లలో కలిపి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 2.50 లక్షల మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్ష రాసేందుకు అనుమతి ఇస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 17న జరగనుంది. అడ్వాన్స్‌డ్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 23 నుంచి మే 4 వరకు స్వీకరించనున్నారు. అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి ఐఐటీల్లో అడ్మిషన్లను జోసా ద్వారా చేపడతారు.

## తడారుతున్న పంట పొలాలు

>> అందించాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట వారంలో కోతకొస్తుందనగా సాగునీటికి కటకట నెలకొనడంతో కరింనగర్ జిల్లా రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో రైతులు వరి పంటకు ట్యాంకర్ల ద్వారా సాగునీరు అందించాల్సి వస్తోంది. ఇప్పటికే వరి సాగుకు పెట్టు బడి తడిసి మోపెడైందని, తాజాగా ట్యాంకర్‌కు రూ.500 నుండి రూ.1000 వరకు వెచ్చించి సాగునీటిని అందించాల్సి రావడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి లేదని అన్నదాతలు వాపోతున్నారు. దీంతో సాగునీటి ప్రాజెక్టుల కోసం పుష్కరకాలం గా ప్రభుత్వాలు లక్షలాది కోట్లు ఖర్చుచేసినా రైతులకు సాగు నీరు అందడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రెండో విడత చర్చలకు ఇరాన్ 'నో'

>> సంతకాలు చేసేందుకు వ్యక్తిగతంగా పాకిస్థాన్‌కు కూడా వెళ్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పాకిస్థాన్ మంచి పని చేస్తోందంటూ ప్రశంసలు కురిపించారు. ఒకవేళ ఇరాన్ ఒప్పందం చేసుకోకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. విద్యుత్ ప్లాంట్లు ధ్వంసం చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇదిలా ఉంటే గత రాత్రి చైనా నుంచి ఇరాన్‌కు వస్తున్న సరుకు రవాణా నౌకపై అమెరికా దళాలు దాడి చేశాయి. దీంతో మరోసారి రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అమెరికా దాడికి ప్రతీకారంగా ఇరాన్ కూడా అమెరికా నౌకలపై డ్రోన్ దాడులు చేసింది. దీంతో మధ్యప్రాచ్యంలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొనేటట్టు కనిపిస్తోంది.

# కాళేశ్వరం దోషులను వదలం: సిఎం

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్‌కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడిందని, ఈ కుంభకోణంలో దోషులు ఎంతటి వారైనా శిక్షించి తీరుతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి అధికారులతో సమీక్ష జరిపిన తర్వాత మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ నుంచి మేడిగడ్డ కుప్పకూలే వరకు జరిగిన పరిణామాలపై అగ్నిపరీక్ష లాంటి విమర్శలు చేశారు. 1975లో జలగం వెంగళరావు హయాంలోనే గోదావరి జలాల వినియోగంపై మహారాష్ట్రతో ఒప్పందం13 జరిగిందని రేవంత్ గుర్తు చేశారు. 2009లో వైఎస్సార్ హయాంలో రూ.38,063 కోట్లతో మొదలైన ప్రాణహితచేవేళ్ల ప్రాజెక్టును, కేసీఆర్ ప్రభుత్వం కేవలం ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం 'కాళేశ్వరం'గా రీడిజైన్ చేసిందని మండిపడ్డారు. అంచనాలను ఏకంగా రూ.1.50 లక్షల కోట్లకు పెంచి, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు అద్భుతమంటూ భ్రమలు కల్పించారు. కానీ 2023లో మేడిగడ్డ కుప్పకూలడంతో వీరి పాపం పండింది. ఎన్నికల కోసమే నిజాలను దాచాలని చూసినా, ప్రకృతి వాస్తవాలను బయటపెట్టింది' అని సీఎం అన్నారు. నవంబర్ 2023లో ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినప్పటికీ, కేసీఆర్ ప్రభుత్వం దాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు రహస్యంగా ఢిల్లీ పర్యటించడంపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విచారణ నుంచి తప్పించుకోవడానికి బీజేపీ నేతల కాళ్లు పట్టుకోవడానికే హరీశ్ ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఎవరెవరిని కలిశారో తెలంగాణ ప్రజలకు చెప్పాలి. న్యాయవాదులను కలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీలు లోపాయికారీ ఒప్పందంతో ఉన్నాయని, అందుకే తాము పదే పదే లేఖలు రాసినా సీబీఐ విచారణపై కేంద్రం స్పందించడం లేదని విమర్శించారు. రైతులకు నీరు కాళేశ్వరం ద్వారా ఇప్పటివరకు కనీసం లక్ష ఎకరాలకు కూడా కొత్తగా నీరు ఇవ్వలేకపోయారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. నిజానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వల్లే రాష్ట్రంలో పంటలు పండుతున్నాయని, అది హరీశ్ రావుకు రాజకీయం తెలియకముందే ఉందన్నారు. ప్రభుత్వం త్వరలోనే నిపుణుల సలహాతో కాళేశ్వరం ప్రాజెక్టుకు రిపేర్లు చేయించి రైతులకు నీరందిస్తుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వంశీకృష్ణ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

21-04-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె
పంచమి రా.1.22
మృగశిర రా.12.01
వర్జ్యం : ఉ.7.15-ఉ.8.43
ము.ఉ.8.19-ఉ.9.092) రా.11.26-రా.12.16
శుభసమయం: ఉ.6.30-7.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు అతిథిమర్యాదలకు అధిక ఖర్చును చేస్తారు. సన్నిహితుల నుండి రహస్యసమాచారము తెలుసుకుంటారు.

**వృషభం:** విరాళములు, చందాలు, ఋణములు, పన్నులు వీటి విషయములలో కూడా ఒత్తిడి అధికంగా ఉంటుంది.

**మిథునం:** ఆర్థిక విషయములలో, కొను గోళ్ళ అమ్మకములలో జాగ్రత్త అవసరము. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి.

**కర్కాటకం:** కాలం కలిసి రానప్పుడు నిదానంవహించడం మేలని గుర్తించండి. తాత్కాలికంగా తగ్గిఉండడం ఓటమికాదు.

**సింహం:** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పు వహించుట చాలా అవసరము. వ్యాపారులకు ప్రోత్సాహము లభిస్తుంది.

**కన్య :** విదేశీవస్తువుల ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్తను వహించండి. ఉద్యోగులకు పదోన్నతులు.

**తుల :** మీరు తెలుసుకున్న సమాచారములో పొరపాటు జరిగి, అవతలవారికి అపార్థము చేసుకొంటారు. జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** అదృష్టానికి మించింది లేదని దృఢ నిర్ణయానికి వస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**ధనుస్సు:** ఎంతో కాలముగా వాయిదా పడు తున్న విషయములు పరిష్కార మవుతాయి. కుటుంబ సమస్యల నుండిబయటపడతారు.

**మకరం:** మీ ప్రవర్తనలో గానీ, వ్యవహారాలలో గాని దాపరికం, ఏకాంతత అవసరం. స్థిరాస్తి వివాదాలు తీరుతాయి.

**కుంభం:** ప్రభుత్వం, మున్సిపాల్టీ, కార్పొ రేషన్లకు కట్టవలసిన వస్నులు నకాలంలో చెల్లించండి. ఒత్తిడివచ్చే అవకాశం ఉంది.

**మీనం :** ఋణాలు ఇవ్వటం తీసుకోవటం వంటి లావాదేవీలు జరుపకండి. ఆరోగ్య పరంగా కొంత మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల - స్వయంగా బటన్ నొక్కిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఎప్రిల్ 20, ప్రభాతవార్త:** రెండో విడత రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్న లబ్దిదారుల నిరీక్షణకు తెరపడింది. రెండో విడత రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా బటన్ నొక్కి రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. మంగళవారం ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.

రెండో విడతలో 45 లక్షల 11 వేల 947 మంది రైతులకు రూ.5,563 కోట్ల రైతు భరోసా నిధులు అందనున్నాయి. గత నెల 23న తొలి విడత రైతు భరోసా కింద రూ.3,590 కోట్లను రైతులకు ఖాతాల్లో సిఎం జమ చేశారు. ఇక మూడో విడత నిధులను మే నెలలో ప్రభుత్వం విడుదల చేయనుంది. మే కల్లా లబ్దిదారులందరికీ ఎకారానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులు జమ కానున్నాయి. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం మొత్తం 1.50కోట్ల ఎకరాలకు సాయం అందిస్తోంది.

రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులు ఉండగా.. విడతల వారీగా అందరికీ రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# లోయలో పడిన బస్సు

>> జాలో అనే ప్రాంతంలో బస్సు ప్రమాదానికి గురైంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఉధంపూర్ డిఐజి శివకుమార్ శర్మ పేర్కొన్నారు. కొండప్రాంతంలో మలుపు వద్ద దారి కనిపించకపోవడం వల్లే ఉదయం సుమారు 10 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. భారీ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాం. 21 మంది మృతి చెందినట్లు గుర్తించాం. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఘటనా స్థలం నుంచి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నాం. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది అని డిఐజి తెలిపారు. ఈ ఘటనపైకేంద్ర మంత్రి జితేంద్రసింగ్ డిప్యూటీ కమిషనర్‌తో మాట్లాడి సహాయక చర్యలపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. బస్సు ప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా స్పందించారు.

ఉధంపూర వద్ద జరిగిన ప్రమాదం హృదయ విదారకం. ప్రమదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలి. క్షతగాత్రులు తొందరగా కోలుకోవాలని ఆశిస్తున్నా అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# డిజిటల్ దిశగా ఖజానా.. ఇక ప్రతి రూపాయి లెక్కే

## - ఆర్థిక వ్యవహారాలపై పటిష్ట నియంత్రణ..అనిశ్చితికి చెక్ - కేటాయింపులు, విడుదల, బకాయిల డ్యాష్‌బోర్డ్

## - పన్నుల లోపాలు సరిదిద్దడం, ఖర్చు తగ్గించడం లక్ష్యం - తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల్లో కీలక మార్పులు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పూర్తిగా డిజిటల్ దిశగా పయనించనుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌లో కేటాయించిన ప్రతి రూపాయిని లెక్కించనుంది. నిధుల విడుదల, వ్యయంపై దీర్ఘకాలంగా నెలకొన్న గందరగోళానికి తెరదించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా డిజిటల్ రూపంలోకి మార్చడానికి సిద్ధమవుతోంది. మరింత స్పష్టమైన పారదర్శకత, వేగవంతమైన నిర్ణయాలు, ప్రజా ఆర్థిక వ్యవహారాలపై పటిష్టమైన నియంత్రణను అందించే సమగ్ర డిజిటల్ బడ్జెట్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలనే దిశగా చర్యలు చేపట్టింది. ఈ చొరవ, బడ్జెట్ కేటాయింపులను పర్యవేక్షించడంతో పాటు, వాటి అమలు చేసే విధానాలను సమూలంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానంగా నిధుల ప్రవాహంలో జాప్యం, అనిశ్చితిపై వివిధ శాఖలలో తరచుగా వినిపించే ఫిర్యాదులను ఈ డిజిటల్ వేదిక పరిష్కరిస్తుంది. ఈ సంస్కరణకు ప్రధానమైనది, ఆర్థిక శాఖ అభివృద్ధి చేసిన ఒక డిజిటల్ డాష్‌బోర్డ్‌గా ఉంటుంది. ఇది బడ్జెట్ కేటాయింపులను విడుదల చేసే క్షణం నుండి క్షేత్రస్థాయిలో వాస్తవ వ్యయం జరిగే వరకు ప్రతి రూపాయిని పర్యవేక్షిస్తుంది. జీఎస్టీ, ఇతర పన్నుల నిర్వహణలో లోపాలను సరిదిద్దడం, ఖర్చులను తగ్గించడం, దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడం ప్రభుత్వ ఉద్దేశ్యంగా ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఒకసారి ఇది కార్యరూపం దాల్చాక, ఈ ప్లాట్‌ఫారమ్ అన్ని విభాగాల అధిపతులకు ప్రత్యేక లాగిన్ యాక్సెస్‌ను అందిస్తుంది. దీని ద్వారా వారు బడ్జెట్ కేటాయింపులు, విడుదలైన నిధులు, రావలసిన బకాయిల గురించిన సమాచారాన్ని నిజ సమయంలో వీక్షించగలిగే అవకాశం ఉంటుంది. అలాగే ఫైళ్ల తరలింపు, విధానపరమైన అడ్డంకుల వల్ల కలిగే జాప్యాన్ని కూడా ఇది గణనీయంగా తగ్గిస్తుందని చెబుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వ శాఖలకు చెందిన విభాగాలు తమ ఖర్చులను మరింత కచ్చితంగా ప్రణాళిక చేసుకోవడానికి, ప్రాజెక్టులు,సంక్షేమ పథకాలను మరింత వేగంగా అమలు చేయడానికి వీలు కల్పిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం, బడ్జెట్ కేటాయింపులను ఒకేసారి ప్రకటిస్తుండగా, లభ్యత, ప్రాధాన్యతలను బట్టి దశలవారీగా అందుకు అవసరమైన మేరకు నిధుల విడుదల జరుగుతుంది. మంజూరైన మొత్తాలు, అందిన నిధులు, బకాయి ఉన్న నిల్వలతో సహా కీలకమైన సమాచార అంశాలను నిరంతరం నవీకరించడం ద్వారా ఈ డిజిటల్ వ్యవస్థ ఈ అంతరాన్ని పూరిస్తుంది. ఆర్థిక స్థితిపై తాజా సమాచారాన్ని అందించడం ద్వారా, ప్రభుత్వం మరింత ఆర్థిక క్రమశిక్షణను ప్రోత్సహించి, నిధుల వినియోగంలో జాప్యాన్ని తగ్గించాలని ఆశిస్తున్నట్లు ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. అలాగే ఈ ప్లాట్‌ఫారమ్, రాష్ట్ర వాటాతో పాటు, కేంద్ర వాటాను కూడా స్పష్టంగా ప్రదర్శించడం ద్వారా కేంద్ర ప్రాయోజిత పథకాలకు మరింత స్పష్టతను తీసుకువస్తుంది. దీనికి అదనంగా, నిర్వహణ వ్యయం, జీతభత్యాల కేటాయింపులకు సంబంధించిన వివరాలు డాష్‌బోర్డ్‌లో అందుబాటులో ఉంటాయి. ఇది, శాఖాపరమైన ఆర్థిక వ్యవహారాలను నిర్వహించేటప్పుడు అధికారులు వేగంగా, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. కాగా గత దశాబ్ద కాలంలో అనేక రాష్ట్రాలు, కేంద్రంలో ఇలాంటి డిజిటల్ ఆర్థిక నిర్వహణ వ్యవస్థలు ప్రవేశపెట్టబడ్డాయి. వీటిలో వ్యయం, చెల్లింపులు, ఫలితాలను నిజ సమయంలో పర్యవేక్షించే ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ ప్లాట్‌ఫారమ్‌లు కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలు నిధుల లీకేజీలను తగ్గించడం, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడం, అలాగే వ్యయాన్ని విధాన ప్రాధాన్యతలకు మరింత అనుగుణంగా సర్దుబాటు చేయడం వంటి ప్రయోజనాలను అందించాయి. ఆయా రాష్ట్రాల అనుభవాల ఆధారంగా, తెలంగా ప్రతిపాదిత డిజిటల్ బడ్జెట్ ఆర్థిక నిర్వహణ, రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఒక సమీకృత, పారదర్శక చట్రాన్ని రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## నేతాజీపై ఇంకెన్ని పిటిషన్లు?

>> వ్యక్తం చేసింది. కేవలం పాప్యులారిటీ కోసమే పిటిషనర్ ఇలాంటి పనులు చేస్తున్నట్లు కనిపిస్తోంది. చారిత్రక వాస్తవాలను న్యాయస్థానాలు నిర్ధారించలేవని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. పిల్ అధికార పరిధిని దుర్వినియోగం చేయవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. నేతాజీ పుట్టినరోజు జనవరి 23, ఐఎన్‌ఏ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 21 తేదీలను జాతీయ సెలవులుగా ప్రకటించాలని, కటక్‌లోని ఆయనజన్మస్థలాన్ని జాతీయ మ్యూజియంగా గుర్తించాలన్నారు.

### 22 నుంచి బిసి గురుకుల జూనియర్ కాలేజీల్లో

# అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

### మే 12 వరకు అవకాశం

### ఎస్ఎస్‌సి మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు

### ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న జూనియర్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ నెల 22 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. మే 12 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరంలో జూనియర్ ఇంటర్మీడియట్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈనెల 22 నుంచి ఆన్‌లైన్‌లో బీసీ గురుకుల సొసైటీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవాలని ప్రకటనలో ఆయన సూచించారు. జూనియర్ ఇంటర్మీడియట్‌లో రెగ్యులర్ గ్రూప్‌లు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీలతోపాటు 7 గ్రూప్‌ల వృత్తి విద్యా కోర్సుల(ఒకేషనల్ కోర్సులు) అగ్రికల్చర్ అండ్ క్రాప్ ప్రొడక్షన్, కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఎంపిహెచ్‌డబ్ల్యు), మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ కోర్సులు ఉన్నాయని తెలిపారు. రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్య కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 146 బీసీ గురుకుల బాలుర జూనియర్ కాలేజీల్లో.. 12,640 సీట్లు, 144 కాలేజీల్లో బాలికలకు 12,080 సీట్లు ఉన్నాయన్నారు. 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని సెక్రటరీ వెల్లడించారు. బీసీ గురుకులాల్లో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తమ స్కూల్ ప్రిన్సిపాల్స్‌కు దరఖాస్తు ఇస్తే సరిపోతుందని కార్యదర్శి సైదులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 040-23328266లో సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు.

## 15 యేళ్లు తక్కువేం కాదు, ఈసారి బెంగాల్‌లో బిజెపి పాగా: రాజ్‌నాథ్‌సింగ్

**భీర్‌భూమ్(పశ్చిమబెంగాల్), ఏప్రిల్ 20:** పశ్చిమబెంగాల్‌లో దశాబ్దానికి పైగా టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను కోరారు. 15 ఏళ్లు తక్కువేం కాదు, ఈసారి బెంగాల్‌లో బీజేపీ పాగా వేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టంచేసారు.



పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దానికి పైగా టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను కోరారు. సోమవారం బీర్‌భూమ్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు వరుసగా మూడుసార్లు టీఎంసీకి అధికారం ఇచ్చారని, 15 ఏళ్లు అంటే అదేమంత తక్కువ సమయం కాదని చెప్పారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేవలం 5 నుంచి 8 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని, దేశ ఆర్థిక వృద్ధిలో 10 శాతంగా ఉన్న పశ్చిమబెంగాల్ టీఎంసీ అధికారంలోకి వచ్చాక 5 శాతానికి పడిపోయిందని తెలిపారు. పశ్చిమబెంగాల్ ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఈసారి బీజేపీకి బాసటగా నిలవాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు. భయాందోళనల మధ్య ఇక్కడి ప్రజలు కాలం నెట్టుకొస్తున్నారు. వారందరికీ ఒకటే చెప్పదలచుకున్నాను. ఈసారి మార్పు తప్పనిసరిగా రావాలి. ఇవాళ కాకపోతే, రేపు అది జరిగి తీరుతుందని భరోసా ఇచ్చారు. పశ్చిమబెంగాల్‌లో బీజేపీ విజయావకాశాలపై రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఇరాన్ సంతతి మహిళా వ్యాపారవేత్త అరెస్టు

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** అమెరికాలో స్థిరపడిన ఇరాన్ సంతతి మహిళా వ్యాపారవేత్త షమీమ్ మాఫీ (44) అరెస్టు వ్యవహారం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఇరాన్ కు బాంబులు, డ్రోన్లు, యుద్ధ సామగ్రిని సరఫరా చేసేందుకు మధ్యవర్తిత్వం వహిస్తున్నారనే ఆరోపణలపై యూఎస్ అధికారులు ఆమెను శనివారం రాత్రి లాస్ ఏంజిలెస్ విమానాశ్రయం లో అదుపులోకి తీసుకున్నారు. ఈమెపై ఆరోపణలు రుజువైతే దాదాపు 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు మొహాజెర్6 సాయుధ డ్రోన్‌లను సరఫరా చేసేందుకు ఆమె ఏకంగా 70 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఆధారాలు లభించాయి. 2025లోనే ఈమె కంపెనీకి 7 మిలియన్ డాలర్ల వరకు చెల్లింపులు జరిగినట్లు కోర్టు పత్రాలు వెల్లడిస్తున్నాయి. 2022 నుండి 2025 వరకు ఆమె ఇరాన్ నిఘా విభాగంతో నేరుగా సంప్రదింపులు జరిపినట్లు ఫోన్ రికార్డులను పోలీసులు కోర్టు ముందు ఉంచారు.

# మరణించి 60 రోజులైనా పూర్తికాని అంత్యక్రియలు

### ఖొమేనీ అంత్యక్రియల నిర్వహణకు ఇరాన్ వెనకడుగు

**టెహ్రాన్, ఏప్రిల్ 20:** అమెరికా ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ మొదటి రోజునే ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా అంత్యక్రియలు నిర్వహించలేదు. ఇరాన్ ఆయన అంత్యక్రియల నిర్వహణకు వెనుకాడుతోంది.



ఓవైపు అమెరికా, ఇజ్రాయెల్ దాడులు మరోవైపు అంతర్గత నిరసనలు భయంతోనే భారీ ఎత్తున బహిరంగ అంత్యక్రియలకు ఇరాన్ వెనుకడుగు వేస్తోంది. యుద్ధం మొదలైన తొలి రోజే ఖమేనీ మరణించడంతో మార్చి 4న అంత్యక్రియలకు ఇరాన్ ప్రణాళిక వేసింది. పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో వాయిదా వేసింది. ఇప్పటివరకు టెహ్రాన్ ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించలేదు. అంత్యక్రియలకు లక్షలాదిగా జనం తరలివచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుందే కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. 1989లో నాటి సుప్రీంనేత ఆయతుల్లా రుహెల్లా ఖొమైనీ అంత్యక్రియలకు లక్షల మంది హాజరైనా, ఇప్పుడు అలాంటి వాతావరణం కనిపించడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం బలహీనంగా ఉంది.. అందుకే భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడానికి సాహసించడం లేదని అంతర్జాతీయ సంస్థ ఫౌండేషన్ ఫర్ డిఫెన్స్ ఆఫ్ డెమొక్రసీస్‌కు చెందిన బెహ్నామ్ తాలెబ్లు వ్యాఖ్యానించారు. అంత్యక్రియల సమయంలో అమెరికా ఇజ్రాయెల్ దాడులు జరుగుతాయనే భయం, ఖమేనీ వారసుడిగా ఎన్నికైన మోజ్తాబా ఖమేనీ బయటకు రాకపోవడం కూడా ఈ జాప్యానికి కారణమని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ఈశాన్య నగరం తుర్కమెనిస్థాన్ సరిహద్దుల్లోని ఖమేనీ స్వస్థలం మష్హద్‌లో అంత్యక్రియలు నిర్వహించాలని భావించినా ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అమెరికాతో కుదిరిన రెండువారాల కాల్పుల విరమణ ఒప్పందం మరో రెండు రోజుల్లో ముగియనుండగా భద్రతాపరమైన ఆందోళనలు మరింత పెరిగాయి. ఈ క్రమంలోనే ఖమేనీ ఖననం విషయంలో ఇరాన్ ఆచితూచి అడుగులు వేస్తోంది.


# బీహార్‌పై కన్నేసే ఉంచుతా.. పాట్నాను వదిలిపెట్టను

### నితీశ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు

**పాట్నా, ఏప్రిల్ 20:** నేను బీహార్‌ను విడిచిపెట్టను ప్రభుత్వంపై కన్నేసి ఉంచుతానని జేడీయూ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వ్యాఖ్యలుచేసి కొత్త సంచలనాలకు తెరతీసారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లినా, బీహార్ రాజకీయాలపై తన పట్టు మాత్రం సడలించబోనని నితీష్ సంకేతాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్న తర్వాత సమ్రాట్ చౌదరి కొత్త నాయకత్వంగా ఎదిగారు. అధికార బాధ్యతలు మారినా, రాజకీయ ప్రభావం మాత్రం ఇంకా నితీష్‌కే ఉందని జేడీయూ వర్గాలు చెబుతున్నాయి. పాట్నాలో జరిగిన జేడీయూ శాసనసభ పక్ష సమావేశంలో పార్టీ నేతలు నితీష్‌కే పూర్తి అధికారం ఇచ్చినట్లు తెలుస్తోంది.సమావేశం తర్వాత నితీష్ కుమార్ మాట్లాడుతూ, తాను బీహార్‌లోనే ఎక్కువ సమయం గడుపుతానని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ పార్టీ కార్యకర్తలు, ప్రజలతో నేరుగా మమేకమవుతానని తెలిపారు. పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని, అంతా సాధారణంగానే ఉందని చెప్పడం ద్వారా జేడీయూలో తన ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పారు. రాజకీయ విశ్లేషకులు మాత్రం ముఖ్యమంత్రి పదవి వదిలినా నితీష్ కుమార్ అసలు లక్ష్యం జేడీయూ సంస్థను మరింత బలోపేతం చేయడమే. ప్రభుత్వ యంత్రాంగ బాధ్యతల నుంచి విముక్తి పొందిన ఆయన, ఇప్పుడు పార్టీ పునాదులను బలపరచడంపై దృష్టి సారించనున్నారని అంటున్నారు.

అదే సమయంలో సమ్రాట్ చౌదరి ప్రభుత్వ పనితీరుపై కూడా పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. బీహార్‌లో విస్తృత పర్యటన చేపట్టనున్న నితీష్ కుమార్, జిల్లాల వారీగా ప్రజాభిప్రాయాలను తెలుసుకుని కొత్త సంస్థాగత చట్రం సిద్ధం చేయాలని చూస్తున్నారు. ఇకయన కుమారుడు నిశాంత్ కుమార్ రాజకీయ ప్రవేశం కూడా ఒకటిగా ఉంది.

ఇప్పటికే నిశాంత్ బీహార్‌లో వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నాడు. పాట్నాలోని పార్టీ కార్యాలయంలో కూడా ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు. దీంతో నితీష్ కుమార్ తన వారసత్వ రాజకీయాలకు బాటలు వేస్తున్నారా అనే చర్చ మొదలైంది నితీష్ కుమార్ ఇప్పుడు ద్వంద్వ వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది. ఒకవైపు జేడీయూ బలహీనపడకుండా కాపాడుకోవడం, మరోవైపు తన కుమారుడు నిశాంత్‌కు భవిష్యత్ నాయకత్వానికి పునాది వేయడం ఆయన లక్ష్యంగా ఉందని తెలుస్తోంది. అందుకే ఢిల్లీ కంటే పాట్నా, బీహార్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అధికార పదవి నుంచి తప్పుకున్నా బీహార్ రాజకీయాల్లో నితీష్ కుమార్ పాత్ర ముగియలేదని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.



# ఈ వేసవిలో తొలిసారి పీక్ డిమాండ్

### దేశంలో 239 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదు

### ఈ యేడాది 271 గిగావాట్లకు చేరే అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరగ దంతో గత ఏడాది కన్నా ఏప్రిల్ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ అధికంగా ఉంది. ఈ పెరుగుదల కీలక ప్రాంతాలలో, ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ భారతదేశంలో వేడి ఒత్తిడి ముందుగానే ప్రారంభమవ్వడాన్ని సూచిస్తుంది, ఇక్కడ ఉష్ణోగ్రతలు ఇప్పటికే కాలానుగుణ సగటులను దాటడం ప్రారంభించాయి.

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం దేశంలోని చాలా ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా విద్యుత్ వినియోగం అంచనాలకు మించి పెరుగతోంది, తాజాగా దేశ వ్యాప్తంగా గరిష్ట విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో 239 గిగావాట్లకు చేరుకుంది. ఇది ఈ వేసవి కాలంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక స్థాయి విద్యుత్ డిమాండ్ కావడం విశేషం. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే తాజా గరిష్ఠ డిమాండ్ ఎక్కువగా ఉంది. గత ఏడాది ఏప్రిల్‌లో గరిష్ఠ డిమాండ్ 235 గిగావాట్లుగా ఉంది. దానికంటే ఈసారి నాలుగు గిగావాట్లు ఎక్కువగా నమోదయింది.

ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని కీలక ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు ఇప్పటికే కాలానుగుణ సగటులను దాటడం ప్రారంభించాయి. ఆయా రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరడంతో అందుకు అనుగుణంగా విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. భారత వాతావరణ శాఖ ప్రకారం, వచ్చే వారం తూర్పు తీరంలో వేడి, తేమతో కూడిన వాతావరణం కొనసాగే అవకాశం ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, విదర్భ ప్రాంతాల్లోని కొన్ని చోట్ల వడగాలుల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల రాబోయే నెలల్లో దేశంలో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనాలు పెరుగుతున్నాయి.

ఈ యేడాది గరిష్ట విద్యుత్ డిమాండ్ 271 గిగావాట్లుగా ఉంటుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

# మహిళా బిల్లు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం రాజకీయ కుట్ర

### రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం వెనుక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రాజకీయ కుట్ర దాగి ఉందని రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న 543 పార్లమెంట్ స్థానాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై ఇండియా కూటమికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేలా కుతంత్రాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.


హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లకు డీలిమిటేషన్తో ముడిపెట్టడం సరైన విధానం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానంగా పార్లమెంట్ స్థానాల పెంపు పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లును కాలయాపన చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రపతికే కనీస గౌరవం ఇవ్వని కేంద్ర ప్రభుత్వం, సాధారణ మహిళలకు ఎలా న్యాయం చేస్తుందని నిలదీశారు. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలను పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదనేదానికి ఇదే తార్కాణమని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి జిమ్మిక్కులు చేస్తోందని మండిపడ్డారు. అయితే దేశ ప్రజలు ఇలాంటి చర్యలకు సహించబోరని ఆయన హెచ్చరించారు.

### కేసు విచారణ నుంచి తప్పకుంటే

# న్యాయవ్యవస్థ ఓటమిని అంగీకరించినట్లే

### కేజ్రీవాల్ పిటిషన్‌ను తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ చేసిన వాదనలను హైకోర్టున్యాయమూర్తి తిరస్కరించారు. కేసు విచారణననుంచి తాను తప్పుకుంటే న్యాయవ్యవస్థ ఓటమిని అంగీకరించినట్లవుతుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలుచేయడంతో ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. ఈ కేసు విచారణ నుంచి న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తప్పుకోవాలంటూ అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు సోమవారం తిరస్కరించింది. కేవలం అనుమానాలు, అపోహల ఆధారంగా న్యాయమూర్తులు కేసుల నుంచి తప్పుకోలేరని న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తాను ఈ కేసు నుంచి తప్పుకుంటే, అది న్యాయవ్యవస్థ ఓటమిని అంగీకరించినట్లు అవుతుందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఒత్తిళ్లకు తలొగ్గి న్యాయమూర్తులు మారతారనే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయని, అందుకే ఈ విజ్ఞప్తిని తోసిపుచ్చుతున్నట్లు వెల్లడించారు. వ్యక్తిగత ఆరోపణలు న్యాయపరమైన ప్రమాణాలకు తలతూగలేవని, కోర్టు తన బాధ్యత నుంచి వెనకడుగు వేయదని ఆమె స్పష్టం చేశారు.



అరవింద్ కేజ్రీవాల్ తన పిటిషన్‌లో జస్టిస్ స్వర్ణకాంత శర్మపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గతంలో తన అరెస్టును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ శర్మ తిరస్కరించారని అలాగే మనీష్ సిసోడియా, కె. కవిత వంటి ఇతర నిందితులకు కూడా న్యాయమూర్తి బెయిల్ ఇవ్వలేదని గుర్తు చేశారు. జస్టిస్ శర్మ పిల్లలు కేంద్ర ప్రభుత్వ ప్యానెల్‌లో న్యాయవాదులుగా ఉన్నారని, ఇది ప్రయోజనాల ఘర్షణకిందకు వస్తుందని కేజ్రీవాల్ వాదించారు. ఈ వాదనలపై స్పందించిన కోర్టు.. న్యాయమూర్తుల కుటుంబ సభ్యులు స్వతంత్ర వృత్తిపరమైన హక్కులను కలిగి ఉంటారని, వారి నియామకాలకు ఈ కేసు విచారణకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. న్యాయమూర్తులపై చేసే వ్యక్తిగత దాడులు మొత్తం వ్యవస్థపై చేసే దాడులుగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. కేజ్రీవాల్‌తో పాటు మనీష్ సిసోడియా, దుర్గేష్ పాఠక్ దాఖలు చేసిన ఇటువంటి పిటిషన్లను కూడా కోర్టు కొట్టివేసింది. సీబీఐ తరపున హాజరైన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కోర్టు సమయాన్ని వృధా చేస్తున్నందుకు కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరారు.

# జెఇఇ మెయిన్-2026 ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా టాప్ ర్యాంక్‌తో చరిత్ర సృష్టించిన నారాయణ

### 8 రాష్ట్రాల్లో నారాయణ విద్యార్థులే స్టేట్ టాపర్స్‌గా సంచలనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్20:** ప్రకటించిన జెఇఇ- మెయిన్ 2026 ఫలితాలోన టాప్ ర్యాంకులతో నారాయణ విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10,14,17, 19,21,23,24,25 వంటి 10లోపు 1,25లోపు 8,100 లోపు 24 అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి.సింధూనారాయణ, పి.శరణి నారాయణ,రమానారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తమ్మిన గిరీష్ ఆలిండియా 10వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10,14,17,19, 21,23,24,25,27, 27,29, 32,37, 40,40,44,56,61, 64,66,73,74,76,97 వంటి 100లోపు 24 టాప్ ర్యాంకులతో పాటు 1000లోపు 160 ర్యాంకులతో నారాయణ విజయ ప్రస్థానాన్ని అప్రతిహతంగా కొన సాగించినట్లు తెలిపారు. వీరిలో అత్యధికులు నారా యణ స్కూల్ విద్యార్థులే కావటం గమనా ర్హమన్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1,1,6,7,9,10 వంటి లోపు 6 ర్యాకులతో పాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100 లోపు 48 ర్యాంకులు,1000 750 ర్యాంకులు కైవసం చేసున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు



విలేకరుల సమావేశంలో రమానారాయణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల్లో ఓపెన్ కేటగిరీలో 3సార్లు(2020,2021,2025) ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించటం నారాయణ కమిట్‌మెంట్‌క ఈ రికార్డులే నిదర్శనమన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన 26 మంది ఉండగా వారిలో 7 మంది (27శాతం) నారాయణ విద్యార్థులు కావటం గమనించదగ్గ విషయం అన్నారు. అలాగే 8 రాష్ట్రాల్లో నారాయణ విద్యార్థులే టాపర్స్‌గా నిలిచారన్నారు. ఆలిండియా బాలికల విభాగంలోనూ నారాయణ విద్యార్థిని మల్లవరపు అస్నా ఫస్ట్ ర్యాంక్ సాధించిందని పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ సింధూర నారాయణ మాట్లాడుతూ జెఈఈ మెయిన్ కలలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, పోటీరారని మరోసారి నిరూ పించామని పేర్కొ న్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 14,75లక్షల మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్ష రాయగా, వీరిలో సామాజిక వర్గాల వారీగా, రిజర్వేషన్లకు అను గుణంగా కేవలం 2.55 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత కల్పిస్తారని తెలిపారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, గోవా,ఢిల్లీ, యుపి)నారాయణ విద్యార్థులే టాపర్స్‌గా నిలవడం నారాయణ ఘనతకు నిదర్శనంగా పేర్కొన్నారు.

# అనుమతులు లేని నెక్స్‌వేవ్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

### ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదన్న నెపంతో ఒరిజినల్ సర్టిఫికెట్లను ఆపకుండా ఉత్తర్వులు ఇవ్వాలి

### ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా విద్యార్థులను మోసం చేస్తున్న నెక్స్ వేవ్ సంస్థపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులే లక్ష్యంగా నెక్స్ వేవ్ సంస్థ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తోందని, విద్యార్థుల నుండి లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేని ఇటువంటి సంస్థల ప్రకటనలను నమ్మి విద్యార్థులు, తల్లిదండ్రులు మోసపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల కాలేదనే సాకుతో ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికేట్లను ఆపడం అన్యాయమని, దీనిపై ఉన్నత విద్యామండలి కఠిన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్‌దోస్త్ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో అక్రమ అడ్మిషన్లను అరికట్టాలని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా పెంచిన ఫీజులను నియంత్రించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్ సెంటర్లు, ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై నిఘా ఉంచి, విద్యార్థులను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రధాని ప్రారంభించాల్సిన రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం!

**జైపూర్, ఏప్రిల్ 20:** ప్రధాని మోదీ ప్రారంభించాల్సిన రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పదుల సంఖ్యలో అగ్నిమాపక యంత్రాలు అక్కడకు చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఈ రిఫైనరీకి భారీ నష్టం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పచ్‌పద్రలో సుమారు రూ.80వేల కోట్ల వ్యయంతో నిర్మించిన దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సి ఉన్నది. సోమవారం ఈ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. 20కు పైగా అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపుచేశారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌తో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయ ఉత్పత్తిని పెంచడం ద్వారా భారత ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో 2013 సెప్టెంబర్ 22న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఈ రిఫైనరీకి తొలిసారి శంకుస్థాపన చేశారు. దీని ప్రాథమిక అంచనా వ్యయం రూ. 37,230 కోట్లు. కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత 2018 జనవరి 16న ప్రధాని మోదీ ఈ ప్రాజెక్టును పునఃప్రారంభించారు. ప్రాజెక్ట్ ప్రాథమిక వ్యయాన్ని రూ. 43,129 కోట్లకు పెంచారు. సుమారు రూ.80 వేల కోట్ల వ్యయంతో పూర్తయిన ఈ ప్లాంట్ ద్వారా పాలీప్రొపీలిన్, పాలిథిలిన్, బెంజీన్, టోలుయిన్, బ్యూటాడైన్ వంటి పెట్రోకెమికల్స్ ఉత్పత్తి చేయనున్నారు. వీటివల్ల పలు అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటవుతాయని హెచ్‌పిసిఎల్ అధికారులు వెల్లడించారు. అయితే ఈప్రమాదం భారీ ఎత్తున కొనసాగడంతో ఒక్కసారిగా భీతిల్లిపోయారు.

### హెచ్1బి వీసాల మోసం కేసులో

# నేరం అంగీకరించిన భారతీయులు!

**కాలిఫోర్నియా, ఏప్రిల్ 20:** అమెరికాలో హెచ్1బీ వీసాల పేరిట భారీ మోసానికి పాల్పడిన కేసులో ఇద్దరు భారత సంతతి వ్యక్తులు తాము నేరంచేసినట్లు అంగీకరించారు. కాలిఫోర్ని యాలోని ఓ యూనివర్సిటీలో ఉనికిలో లేని ఉద్యోగాలను సృష్టించి, తద్వారా వీసాలు పొంది మోసం చేసినట్లు వారు అంగీకరించి నట్లు అమెరికా అటార్నీ కార్యాలయం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, కాలిఫోర్ని యాలోని డబ్లిన్ నగర నివాసులైన సంపత్ రాజిడి (51), శ్రీధర్ మాద (51) ఈ కుట్రకు పాల్పడ్డారు. శ్రీధర్ మాద, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా అగ్రికల్చర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ విభాగానికి చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీ సర్‌గా తన పదవిని దుర్వినియోగం చేశారు.

హెచ్1బీ వర్కర్లను నియమించుకునే అధికారం లేకపోయినా, యూనివర్సిటీలో ఉద్యోగాలు ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. మరోవైపు, సంపత్ రాజిడి తన వీసా సర్వీసింగ్ కంపెనీలైన ఎస్‌టీమ్ సాఫ్ట్ వేర్ ఇంక్, అప్‌ట్రెండ్ టెక్నాలజీస్ ఎల్ఎల్‌సీ ద్వారా ఈ మోసపూరిత దరఖాస్తులను దాఖలు చేశారు. జూన్ 2020 నుంచి జనవరి 2023 మధ్య ఈ మోసం కొనసాగింది.

అనేక మంది పేరుమీద వీరిద్దరు హెచ్ 1 బీ వీసా పిటిషన్లు దాఖలు చేశారు. కుట్రలో భాగంగానే ఇలా చేసినట్లు దర్యాప్తులో తేలడంతో పాటు నిందితులునేరాన్ని అంగీకరిం చినట్లు కాలిఫోర్నియా అటార్నీ కార్యాలయం తెలిపింది. ఈ కేసులో దోషులకు గరిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష 2,50 లక్షల డాలర్ల భారీ జరి మానా విధించే అవకాశం ఉందని తెలుస్తోంది.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో నార్వే రాయబారి బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20:** భారత్‌లో నార్వే రాయబారి మేఎలిన్ స్టెనర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ నార్వే మధ్య పరస్పర సహకారానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి, హైదరాబాద్ రీజియనల్ పాస్‌పోర్ట్ అధికారిణి స్నేహజ జొన్నలగడ్డ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన న్యాయవాది సుబ్బారావు

### గాయని మంగ్లీ నుంచి రక్షణ కల్పించాలని వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** గాయని మంగ్లీ మైక్రో ఫైనాన్స్ పేరిట కోట్లాది రూపాయలు వసూలుచేసి బోర్డు తిప్పేసినట్లు ఆరోపణలు చేసిన న్యాయవాది సుబ్బారావు సోమవారం డిజిపి శివధర్‌రెడ్డిని కలిశారు. లక్డీకాపూల్‌లోని డిజిపి కార్యాలయంలో డిజిపితో భేటీ అయిన న్యాయవాది సుబ్బారావు గాయని మంగ్లీ నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆయన డిజిపికి వినతిపత్రాన్ని సమర్పించారు. మంగ్లీపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత ఆమెకు సంబం ధించిన వ్యక్తులు తనను ఫోన్‌లో బెదరిస్తుండడంతోపాటు అసభ్యంగా మెసేజ్‌లు పంపుతూ మానసికంగా హింసిస్తున్నారని సుబ్బారావు ఆరోపించారు. ఇందులో రమావత్ మధునాయక్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. మధునాయక్‌తో తనకు సంబంధం లేదని మంగ్లీ చెబు తుండడం అంతా అబద్ధమని, తన వద్ద సాక్ష్యాలున్నాయని ఆయన అన్నారు. తనకు రక్షణ కల్పించాలని డిజిపిని కోరినట్లు అనంతరం మీడి యాతో మాట్లాడుతూ సుబ్బారావు తెలిపారు. తనకు భద్రత కల్పిస్తానని డిజిపి హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. తనను అవమానించిన పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌కు నోటీసులు అందాయని, మైక్రో ఫైనాన్స్ బాధితు లకు న్యాయం జరిగే వరకు తాను పోరాటం చేస్తూనే ఉంటానని సుబ్బారావు తెలిపారు.

**ఇన్‌స్పెక్టర్‌పై హైకోర్టు ఆగ్రహం**

ఇదిలా ఉండగా పోలీసు స్టేషన్‌లో న్యాయవాదికి డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌కు హైకోర్టు అక్షింతలు వేయడంతో పాటు దీనిపై నోటీసులు జారీ చేసింది.

### జెఇఇ మెయిన్ ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్

## పూర్వవిద్యార్థుల అపూర్వ విజయం

### ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా ర్యాంకులు సొంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** జెఇఇ మెయిన్ -2026 ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు సంచలన విజయం సాధించారు. ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా ర్యాంకులు సాధించారు.




డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు పి. మోహిత్, బి. చంద్రశేఖర్‌రెడ్డి ఆలిండియా ఓపెన్ కెటగిరిలో మొదటి ర్యాంకు సాధించి సంచలనం సృష్టించారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఎం. రామ సంతోష్ 62వ ర్యాంకు, పి. చెన్నకేశవ్ 83 ర్యాంకు సాధించారు. ఆలిండియా మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 1, 1, 7, 8, 23, 24, 26, 34, 50, 62, 68, 71, 82, 83, 94 ర్యాంకులతో సత్తా చాటారు. మొత్తం 15 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులను , అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బందిని డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ యాజమాన్యం అభినందించింది.

## ఢిల్లీకి హారీశ్‌రావు బృందం, న్యాయవాదులతో చర్చలు

### పార్టీ ఫిరాయింపులు, కాళేశ్వరం కమిషన్ అజెండా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20:** పార్టీ ఫిరాయింపులు, కాళేశ్వరం కేసుల నేపథ్యంలో న్యాయపరమైన చర్చల కోసం బీఆర్‌ఎస్ త్రి సభ్య బృందం ఢిల్లీకి చేరుకుంది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం సీనియర్ న్యాయవాదులతో హారీశ్‌రావు, వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర సమావేశం అయ్యారు. కాళేశ్వరంపై 22న తెలంగాణ హైకోర్టులో తీర్పు రానుంది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపుల కేసు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్‌ఎస్ త్రిసభ్య బృందం చర్చిస్తుంది. ఒకవేళ హైకోర్టులో తీర్పు వ్యతిరేకంగా వస్తే సుప్రీం కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది. దీనిపై కూడా న్యాయవాదులతో చర్చించినట్లు సమాచారం.



## జపాన్‌లో భూకంపం.. రిక్టర్ స్కేలుపై 7.4గా నమోదు

**టోక్యో, ఏప్రిల్ 20:** జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. దీనితో అధికారులు తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చని జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.54 గంటలకు ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం సంభవించింది. సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో, ఎత్తైన ప్రదేశాల్లోనే ఉండాలని అధికారులు పౌరులకు సూచించారు. జపాన్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఒకటి. సాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1,500 వరకు భూకంపాలు సంభవిస్తాయి. ఈశాన్య తీరంలో సోమవారం సంభవించిన భూప్రకంపనల కారణంగా పసిఫిక్ మహాసముద్ర తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. సముద్ర తీర ప్రాంతాల్లో 3 మీటర్ల(సుమారు 10 అడుగులు) ఎత్తు వరకు అలలు ఎగసిపడే అవకాశం ఉందని జపాన్ మెటీరియోలాజికల్ ఏజెన్సీ తెలిపింది. ప్రధానంగా ఇవాటే, ఆమోరీ, హుక్కైడో ప్రిఫెక్చర్‌లకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతంలోని వారు వీలైనంత త్వరగా అక్కడినుంచి సురక్షిత ప్రదేశాలకు వెళ్లిపోవాలని హెచ్చరించింది. సునామీ హెచ్చరికలు ఎత్తి వేసే వరకు సురక్షిత ప్రాంతాలను వీడరాదని స్పష్టం చేసింది.

# ఒటిటి విడుదలలో నిర్మాతలు, థియేటర్ల మధ్య రగడ

### దక్షిణాది చిత్ర పరిశ్రమలో రచ్చకెక్కిన విభేదాలు

### సౌత్ ఇండియన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఓటీటీ విడుదల సమయాల విషయంలో దక్షి ణ భారత చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, థియేటర్ యజమానుల మధ్య పెద్ద వివాదం చెలరేగుతోంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ పరిశ్రమలకు చెందిన ప్రముఖ నిర్మాతలను ఒకచోట చేర్చే సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అనే పేరుతో కొత్తగా ఏర్పడిన సంస్థ ఈ సమస్యకు కేంద్ర బిందువుగా ఉంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో సినిమా విడుదల షెడ్యూల్ పూర్తిగా నిర్మాతల చేతిలోనే ఉంటుందని ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఎనిమిది వారాల విరామం కోసం ఒత్తిడి చేస్తున్న థియేటర్ యజమానులకు ఇది పూర్తిగా విరుద్ధంగా ఉంది. సినిమా హాళ్లను కాపాడటానికి, డిజిటల్ విడుదలల కోసం వేచి ఉండకుండా ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చూడటానికి ఈ అవకాశం చాలా అవసరమని థియేటర్ యజమానులు వాదిస్తున్నారు. ముఖ్యంగా బాక్సాఫీస్ వద్ద వెనుకబడిన చిత్రాలకు ఓటీటీ ఒప్పందాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించడానికి నిర్మాతలు తాజాగా హైదరాబాద్‌లో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ వేదికపై సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌ను అధికారికంగా ప్రారంభించారు.

ఓటిటి విడుదల సమయాల విషయంలో థియేటర్ యజమానులు తీసుకునే ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలను తాము అంగీకరించబోమని నిర్మాతలు స్పష్టం చేశారు. సరైన అంతర్గత చర్చలు, సామూహిక ఒప్పందం లేకుండా ఓటిటి విడుదల తేదీలకు కట్టుబడి ఉండవద్దని నొక్కి చెప్పారు. వారి ప్రయోజనాలను పరిరక్షించేందుకు, దక్షిణ భారత చలనచిత్ర నిర్మాతల సంఘం ఆధ్వర్యంలో ఒక సంయుక్త కమిటీని ఏర్పాటు చేశారు. మొత్తంమీద, ఎగ్జిబిటర్లు ఆకస్మికంగా, ఏకపక్షంగా నిబంధనలను విధిస్తే పరిశ్రమ సమర్థవంతంగా పనిచేయలేదని నిర్మాతలు స్పష్టం చేస్తున్నారు. ఆర్థిక నష్టం తామే భరిస్తున్నాం కాబట్టి, తుది నిర్ణయం తమదే అయి ఉండాలని నిర్మాతలు వాదిస్తున్నారు.

మరోవైపు, మారుతున్న ప్రేక్షకుల ప్రవర్తన నేపథ్యంలో తమ వ్యాపార నమూనాని నిలబెట్టుకోవడంపై థియేటర్ యజమానులు దృష్టి సారిస్తున్నారు. నిర్మాతలకు పూర్తి స్వేచ్ఛ లభిస్తే, కొన్ని సినిమాలు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇది థియేటర్ల రాబడిపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

మరోవైపు, కోలుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై ఎక్కువగా ఆధారపడే చిన్న సినిమాలకు కఠినమైన నిబంధనలు నష్టం కలిగించవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ప్రతిష్టంభన మరింత తీవ్రమై, దక్షిణ భారతదేశం అంతటా సినిమా విడుదలలు, రాబడులు, థియేటర్ కార్యకలాపాలపై ప్రభావం చూపవచ్చనే ఆందోళన సినీ పరిశ్రమ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## పాతబస్తీలో తమ్ముడు, మరదలను హత్య చేసిన అన్న

**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో పాటు అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వనందుకు అన్న సొంత సోదరుడు, మరదలను కత్తితో పొడిచి అతి దారుణంగా హత్య చేసిన సంఘటన సోమవారంసాయంత్రం మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పాతబస్తీ సుల్తాన్‌పురలో జంట హత్యలు కలకలం రేపింది. మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ కొండలరావు, స్థానికుల కథనం ప్రకారం.. ఆదిల్ ఖాన్ (35) కారు డ్రైవర్‌గా పని చేస్తు సుల్తాన్‌పురలో నివాసం ఉంటున్నాడు. అతని సోదరుడైన అఖిల్ ఖాన్ (32) కారు డ్రైవర్, ఎలక్ట్రిషియన్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అఖిల్ ఖాన్‌కు భార్య అజ్మీర్ బేగం, (30) నలుగురు పిల్లలు కలరు. ప్రసుతం అజ్మీర్ బేగం నాలుగు నెలల గర్భిణీ. ఇద్దరు అన్న దమ్ములు సుల్తాన్‌పురలో నివాసం ఉంటున్నారు. కాగా ఆదిల్ ఖాన్, అతని సోదరుడైన అఖిల్ ఖాన్‌ల మధ్య కుటుంబ కలహాలు వల్ల గొడవలు జరుగుతున్నాయి. అన్న ఆదిల్ ఖాన్ వద్ద తమ్ముడు అఖిల్ ఖాన్ అప్పుగా తీసుకున్న అప్పును తిరిగి చెల్లించటం లేదు. ఈ విషయంలోసోదరులు ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆదిల్ ఖాన్ సుల్తాన్‌పురలో ఉన్న తమ్ముడ్ అఖిల్ ఖాన్ ఇంటికి వచ్చాడు. ఇద్దరి మధ్య తీసుకున్న అప్పు విషయమై గొడవ జరిగింది. కోపంలో ఆదిల్ ఖాన్ కత్తితో తమ్ముడు అఖిల్ ఖాన్, అతని భార్య అజ్మీర్ బేగంపై దాడి చేశాడు. తీవ్ర గాయాల పాలైన భార్యభర్తలిద్దరూ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అఖిల్ ఖాన్, అజ్మీర్ బేగంల మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును మీర్‌చౌక్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## దక్షిణ మధ్య రైల్వేకు ప్రతిష్టాత్మక పిఆర్ అవార్డులు



తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొ.నాగేశ్వర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న సిపిఆర్వో శ్రీధర్, పిఆర్వోలు ప్రదీప్‌కుమార్, రాజేష్ తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ ఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ నిర్వహించిన పబ్లిక్ రిలేషన్స్ అవార్డ్స్-2026 కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల విభాగం మూడు విభాగాల్లో ప్రతిష్టాత్మక పురస్కారాలను కైవసం చేసుకుంది. మీడియా రిలేషన్స్ క్రైసిస్ కమ్యూనికేషన్" విభాగంలో ప్రథమ బహుమతి, సోషల్ మీడియా కమ్యూనికేషన్" విభాగంలో ద్వితీయ బహుమతిని సాధించింది. తెలంగాణ రైజింగ్ 2047: కమ్యూనికేషన్, ఇన్నో వేషన్ ఎంపవం "మెంట్" అనే థీమ్‌తో ఏప్రిల్ 19న హైదరాబాద్ బేగం పేట్‌లోని హోటల్ ది ప్లాజాలో నిర్వహించిన 4వ తెలంగాణ పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ సంద ర్భంగా ఈ అవార్డు లను ప్రదానం చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీని వాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, ఉస్మానియా యూని వర్సిటీ జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభా గం రిటైర్డ్ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, తెలంగాణ ప్రభుత్వ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఈ అవార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్, సీనియర్ పీఆర్ఓ ఎం. ప్రదీప్ కుమార్, పీఆర్ఓ కె. రాజేష్ అవార్డులను స్వీకరించారు. మీడియా సంబంధాల నిర్వహణ, సంక్షోభ పరిస్థితుల్లో సమర్థవంతమైన సమాచార ప్రసారం, అలాగే సోషల్ మీడియాలో చూపిన ప్రతిభ ఆధారంగా ఈ అవార్డులు లభించాయి. మీడియా సంబంధాల విభాగం పత్రికా సమావే శాలు, పర్యటనలు, సత్కారాలు నిర్వహిస్తూ ముద్రణ మరియు ఎలక్ట్రానిక్ మీడియాతో సత్సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ చర్యలు సమాచారాన్ని ఖచ్చితంగా ప్రజలకు చేరవే యడంలో, పారదర్శకత మరియు విశ్వస నీయతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

అదేవిధంగా ట్రాక్ బ్రీచ్లు, వరదలు, తుఫానులు, పండుగ రద్దీ వంటి సంక్షోభ పరిస్థితుల్లో రైలు సేవలపై సకాలంలో సమాచా రాన్ని అందిస్తూ ప్రయాణికులకు సహాయ పడుతోంది. రైళ్ల మార్పులు, రద్దులు, పునరు ద్ధరణ పనులపై పత్రికా ప్రకటనలు, బులెటిన్లు వెంటనే జారీ చేస్తోంది. సోషల్ మీడియా వేదికలైన శ్రీ, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా రైల్వే కార్య కలాపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సరుకు రవాణా సేవలు, ఆవిష్కరణలపై తాజా సమాచారాన్ని పంచుకుంటూ ప్రజలకు చేరువ వుతోంది.

### 23 వరకు అవకాశం.. ఇంటర్ బోర్డు సెక్రటరీ

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువుపెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు గడువును పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకి ఫీజు చెల్లించడానికి సోమవారం(ఏప్రిల్ 20) వరకు ఉన్న గడువును ఈ నెల 23 వరకు పొడి గించారు. గడువును పొడిగిస్తున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షల ఫలితాలను ఈ నెల 12న విడుదల చేయగా.. ఈ నెల 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. ఇంటర్ మొదటి సంవత్స రంలో 4,89,123 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. వారిలో 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవ త్సరంలో 5,07,948 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతే వారిలో 3,58,490 మంది ఉత్తీర్ణత సాధించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో ఫెయిలైన వారితోపాటు అదనంగా మార్కులు కావాలని భావించే వారు ఇంప్రూవ్‌మెంట్ పేరుతో పరీక్షలకు హాజరవుతారు. ఇక ద్వితీయ సంవత్సరంలో ఫెయిలైన వారు కూడా పరీక్ష ఫీజును చెల్లిస్తారు. ఇప్పటి వరకు సుమారు 2.20 లక్షల మంది ఫీజు చెల్లించినట్టు తెలిసింది. ఈ నెల 13 నుంచే రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు కూడా ఇంటర్ బోర్డు దరఖాస్తులను స్వీకరిస్తోంది. సోమవారం సాయంత్రం వరకు రీకౌంటింగ్ కోసం 7వేల దరఖాస్తులు రాగా.. రీవెరిఫికేషన్ కోసం 38వేలు దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

## ఐదంతస్థుల భవనంలో వ్యాపించిన మంటలు

### గచ్చిబౌలిలో అగ్ని ప్రమాదం: సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి తీవ్రగాయాలు, పరిస్థితి విషమం

### పొగతో ఉక్కిరిబిక్కిరైన మరో 11 మంది ఉద్యోగులు





ప్రమాదం చోటుచేసుకున్న టిఎన్‌జిఒ కాలనీలోని జెవి ప్లాజా భవనం, ఇన్‌సెట్- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాజశేఖర్ బాబు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ప్రాణాల మీదకు తెచ్చింది. ఓ భవనం సెల్లార్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో చోటుచేసుకున్న ప్రమాదం పక్కనే ఉన్న సోఫాలు, ద్విచక్రవాహనాలకు మంటలు అంటుకోవడంతో భారీఅగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఐదంతస్థుల భవనం మొత్తం మం టలు వ్యాపించి, దట్టంగా పొగ అలుముకుంది. ఈ ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తీవ్రంగా కాలినగాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందు తుండగా, మరో 11మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పొగ పీల్చి తీవ్రఅస్వస్థతకు గురయ్యారు. ఈ ప్రమా దంలో 12 ద్విచక్ర వాహనాలు కాలిపోగా, మరికొన్ని వాహనాలు పాక్షికంగా ధ్వంస మయ్యాయి. ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి టిఎన్‌జిఒ కాలనీ అలయ్‌బలయ్ చౌరస్తా సమీ పంలోని జెవి ప్లాజా అనే ఐదంతస్థుల భవనాన్ని రాజేందర్‌రెడ్డి లీజుకు తీసుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు అద్దెకు ఇచ్చాడు. ఇందులో మొత్తం 24 పోర్షన్లు ఉండగా, ఒక్కో పోర్షన్‌లో ముగ్గురు నుంచి నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యో గులు, ఇతరులకు అద్దెకు ఇచ్చారు. కాగా సోమవారం ఉదయం 6.30 గంటలకు భవనం సెల్లార్‌లో ఉన్న ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డులో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా నిప్పు రవ్వలు ఎగిరిపడ్డాయి. ప్యానల్ బోర్డు పక్కనే పాత సోఫాసెట్ ఉండగా, నిప్పు రవ్వలు సోఫా మీద పడి మంటలు అంటుకున్నాయి. సోఫా పక్కనే ద్విచక్రవాహనాలు ఉండడంతో మంటలు వాహనాలకు అంటుకొని భవనం మొత్తం మంటలు, పొగ వ్యాపించాయి. మెట్ల మార్గమంతా మంటలు, పొగ వ్యాపించడంతో పైఅంతస్థుల్లోని వారు భవనంలోనే చిక్కుకు పోయారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వట్టినాగులపల్లి, మాదాపూర్ అగ్నిమాపకకేంద్రం సిబ్బంది ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకున్నారు. సెల్లార్‌లో మంటలను అదుపుచేసి మొదటి అంతస్థులో ఉన్న అద్దాలను పగులగొట్టి భవనం లోపలికి ప్రవేశించారు. భవనం పై అంతస్థుల్లో చిక్కుకుపోయిన 16మందిని రక్షించి కిందకు తీసుకువచ్చారు.

**ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పరిస్థితి విషయం, పలువురికి అస్వస్థత**

ఆంధ్రప్రదేశ్ గుడివాడ పరిధిలోని గుడ్లవల్లెరుకు చెందిన గాజుల రాజశేఖర్ బాబు(25) ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంచేస్తూ జెవి ప్లాజా రెండో అంతస్థులోని ప్లాట్ నెంబరు 202లో మరో నలుగురితో కలిసి నివాసం ఉంటున్నాడు. అగ్నిప్రమాద సమయంలో మంటలు మెట్ల మార్గాన్ని మొత్తం వ్యాపించడంతో అందులో నుంచి తప్పించుకునే యత్నంలో రాజశేఖర్‌బాబుకు తీవ్రగాయాలయ్యాయి. 90శాతం కాలిన గాయాలు కావడంతో రాజ శేఖర్‌ను స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. ఇతనితోపాటు ఈ భవనంలో ఉన్న డాక్టర్ అమూల్య(34), సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రణీత్(22), హర్షిలా(22), పంకజ్ జిందాల్(37), సోనమ్‌జడోన్(35), శిల్పాపాండే(24), ఆది పవన కుమార్(25), రాజశేఖర్(40), రాజేశ్(24), వెంకట్(25)తోపాటు 7నెలల ఆరివ్‌కేతన్‌లు పొగపీల్చి అస్వస్థతకు గురికావడంతో వీరిని స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అగ్నిప్రమాదంలో సెలార్‌లోని 12 ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోగా, మరికొన్ని వాహనాలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. సరైన నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరించిన భవన యజమానితోపాటు లీజుకు తీసుకున్న రాజేందర్‌రెడ్డి మీద పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.



మంచిర్యాలలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

## మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం కాంగ్రెస్ కుట్ర

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

### నారి శక్తి వందన్ బిల్లును అడ్డుకోవడంపై ధ్వజం

**నస్పూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** నారి శక్తి వందన్ బిల్లును లోక్ సభలో అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించడం మహిళా ద్రోహం అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ విమర్శించారు. సోమవారం బిజెపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ వ్యతిరేకించడం వల్ల రాష్ట్రంలో 60 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా ఎదిగే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలను నెర వేర్చకుండా ఇప్పుడు కేంద్రం ఇస్తున్న హక్కులను కూడా కాలరాస్తోందని మండిపడ్డారు. 60 యేళ్లుగా కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డు కుంటూనే ఉందని రఘునాథ్ ఆరోపించారు. ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెరుగుతాయని వివరించారు. రేవంత్ రెడ్డి ప్రతి పాదించిన హైబ్రిడ్ మోడల్ వల్ల కేవలం హైదరాబాద్‌లోనే నియోజక వర్గాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. దీనివల్ల తెలంగాణలోని మిగతా జిల్లాలకు తీవ్రనష్టం జరుగు తుందని హెచ్చరించారు. మహిళా వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొ రేషన్ బిజెపి ఫ్లోర్‌లీడర్ ముకేష్‌గౌడ్, కార్పొరేటర్ అనిత, బిజెపి నాయ కులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంకటకృష్ణ, ఆంజనేయులు, స్వాతి, సుజాత, స్వప్న, రజిత, సరుతారెడ్డి, జయరాంరావు, రాజుకుమార్, స్వామిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక విప్లవకారుడు, గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** సామాజిక విప్లవకారుడు, గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు అని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. సోమవారం బసవేశ్వరుడి జయంతిని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా లింగాయత్ సమాజానికి బిజెపి రాష్ట్ర శాఖ తరఫున బసవేశ్వర మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బసవేశ్వర మహారాజ్ నేడు కేవలం ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం కాదని, ఆయన ఒక మహోన్నత సిద్ధాంతంగా, దైవంగా కోట్లాది మంది గుండెల్లో కొలువై ఉన్నారు. ఆయన జీవిత చరిత్ర తరతరాలకు ప్రేరణాదాయకం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బసవేశ్వరుని ఆలోచనా విధానం నుండి గొప్ప స్ఫూర్తి, ప్రేరణ పొందారు. అందుకే దేశంలో అధికారికంగా బసవ జయంతిని నిర్వహించడంతో పాటు, లండన్ నగరంలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించి మన సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేశారు. నాడే స్త్రీ సాధికారత కోసం కృషి చేసిన బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగానే, ప్రధాని మోడీ చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చారు. బసవేశ్వరుడు ఆశించిన కులరహిత, సమానత్వ సమాజ నిర్మాణం బిజెపి లక్ష్యం అన్నారు. బసవేశ్వరుడు బోధించిన "కాయకవే కైలాసం" (శ్రమే దైవం) అనే సూత్రం నేటికీ మన సమాజాన్ని భక్తి, సేవ మరియు సామాజిక సమరసత వైపు నడిపిస్తుందన్నారు. సంస్కృతిని కాపాడుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆ మహనీయుడు చూపిన బాటలో మనమంతా ముందుకు సాగాలని, బసవేశ్వర మహారాజ్ ఆలోచన విధానం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోందని, ఆ మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

# కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణానికి అంకురార్పణ


భూమి పూజ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

### రూ. 3.70 కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణం

### ముక్తీశ్వరుని సన్నిధిలో మంత్రులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** దక్షిణ కాశీగా పేరుగాంచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయం నూతన శోభను సంతరించు కోనుంది. ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేటాయించిన రూ. 198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునర్ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. వీటితో పాటు భక్తుల సౌకర్యార్థం రూ. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బస్టాండ్ పనులకు కూడా ఆయన భూమిపూజ చేశారు.

**భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం..**

కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని మహా రుద్రా భిషేకం నిర్వహిం చారు. అనంతరం శుభా నంద దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చ కులు సీఎంకు వేదా శీర్వచనం అందించగా, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమీషనర్ హనుమంతరావు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక పర్యాటక రంగంలో కాళేశ్వరానికి పూర్వ వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్, ఎంపీలు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కెసిఆర్ క్షమాపణ చెప్పాల్సిందే

### ఉచిత బస్సు ప్రయాణంపై విమర్శలు సరికాదు

### గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తీవ్రంగా ఖండించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకాన్ని పనికిమాలినదిగా అభివర్ణించడం దొరతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. వెంటనే ఆ వ్యాఖ్య లను కెసిఆర్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. నిజంగా ఈ పథకం పనికిరాదని భావిస్తే, దాన్ని రద్దు చేస్తామని చెప్పే ధైర్యం ఉందా అని కెసిఆర్‌ను ప్రశ్నించారు. ఈ ఉచిత బస్సు పథకం ద్వారా లక్షలాది మహిళలు ప్రతీ రోజు ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుంటూ, ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సేవలను సులభంగా పొందుతున్నారని ఆమె వివరించారు. ఇప్పటివరకు సుమారు రూ.10 వేల కోట్ల మేర మహిళలకు ప్రయాణ వ్యయ భారం తగ్గిందని తెలిపారు. ఇది కేవలం పథకం మాత్రమే కాదని, మహిళల ఆర్థిక స్వావలంబనకు, సామాజిక స్వేచ్ఛకు దారితీసే కీలక అడుగు అని స్పష్టం చేశారు.సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ఈ పథకాన్ని చూసి ఓర్వలేకనే తక్కువ చేసి చూపించే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు బయటకు రావడం, తమ పనులు స్వయంగా చేసుకోవడం ఇష్టపడని దొరతనపు ఆలోచనల వల్లే కెసిఆర్ నోట ఈ తరహా వ్యాఖ్యలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల మనోభావాలను దెబ్బతీసినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బసవేశ్వరుని బోధనలను అనుసరించాలి: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20:** భారత సామాజిక న్యాయ దార్శనికుడు, మానవతావాది, బసవేశ్వరుని జయంతి సందర్భంగా, వారు దేశానికి అందించిన మార్గదర్శకత్వం, సామాజిక కృషిని, మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు.కులం, వర్ణం,లింగం రూపంలో దేశంలో కొనసాగుతున్న వివక్షాపూరిత, అమానవీయ మానవ సంబంధాలు రద్దుకావాలని,సమానత్వ భావన ఫరిడవిల్లాలని, పోరాడిన మానవతా వాది, సంఘ సంస్కర్త బసవేశ్వరుడు అని కేసీఆర్ కొనియాడారు. తన సాహిత్యం ద్వారా, సమాజంలో అవగాహన, సంస్కరణలకు బాటలు వేసి,. సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు గౌరవం అనే మహత్తర సూత్రాలను ప్రతిపాదించి., ఎనిమిది దశాబ్దాల క్రితమే అమలుచేసిన వారి దార్శనిక కార్యాచరణ, నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నదని కేసీఆర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుడి బోధనలను అనుసరించి, సమానత్వం, మానవతా విలువలను కాపాడే దిశగా కృషి చేయాలని కేసీఆర్ కోరుకున్నారు.

# బిఆర్ఎస్‌లో ముసలం మొదలైంది

### ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

### విభేదాల వల్లే హరీశ్ ఢిల్లీ యాత్ర: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లోకి జీవన్‌రెడ్డి రాకతో ముసలం మొదలైందని అందువల్లే మాజీ మంత్రి హరీశ్‌రావు జగిత్యాల సభకు ముఖం చాటేసి ఢిల్లీ టూర్‌కు వెళ్ళాడని ఎస్‌సి, ఎస్టీ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్, ట్రాన్స్‌జెండర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. సిఎల్‌పిలో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ యేడాది తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్‌రావు జగిత్యాలకు రాకుండా ఢిల్లీ ఎందుకు వెళ్లాడని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌లో ముసలం మొదలైందని కెసిఆర్ కుటుంబంలో వర్గ పోరు జరుగుతోందని ఆయన చెప్పారు. కవిత మొదటి నుంచి హరీశ్‌రావు గురించి చెపుతూనే ఉంది. చివరకు ఆమెనే పార్టీ వదిలిపెట్టిపోయిందనీ అన్నారు.

హరీశ్‌రావు ఇప్పుడు ఎందుకు ఢిల్లీ కి పోయాడో తెలంగాణ ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. హరీశ్‌రావు ఢిల్లీలో ఏ పార్టీని సంప్రదిస్తున్నాడున్న విషయాలు బయటకు వస్తాయనీ ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రెండు గా చీలిపోయే అవకాశం కనిపిస్తోందనీ అక్రమ డబ్బుతో జగిత్యాలతో జనసమీకరణ చేస్తున్నారనీ ఆరోపించారు. జీవన్‌రెడ్డి భుజంపై తుపాకీ పెట్టి ప్రభుత్వాన్ని తిట్టాలని చూస్తున్నారనీ ఆవేదన చెందారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కుట్ర, అక్కసు, కుతంత్రం ఎందుకు?ముఖ్యమంత్రి సీటు అంటే గౌరవం లేకుండా అహంతో కెటిఆర్ మాట్లాడుతున్నాడనీ విమర్శించారు.

**జీవన్‌రెడ్డి చేరికతో బిఆర్ఎస్‌లో చీలిక : ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్**

జీవన్‌రెడ్డి చేరిక బిఆర్ఎస్ చీలికకు కారణం అవుతున్నట్లు కనిపిస్తోందనీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డి చేరికను హరీశ్‌రావు వ్యతిరేకిస్తున్నాడనీ ఆయన వ్యాఖ్యానించారు. కెటిఆర్ బతిమాలుకుని జీవన్ రెడ్డి దగ్గరకు హరీశ్‌రావు జగిత్యాలకు తీసుకెళ్లాడని అన్నారు. కెసిఆర్ ఫాంహౌస్‌కు జీవన్‌రెడ్డి వచ్చినప్పుడు హరీశ్‌రావు వెళ్లలేదని గుర్తుచేశారు. హరీశ్‌రావునే పార్టీ నుంచి బయటకు వెళ్లే పరిస్థితి జీవన్‌రెడ్డి చేరిక వల్ల జరుగు తోందనీ చెప్పారు. బిజెపి నేతలతో కలిసేందుకు హరీష్ రావు రహస్యంగా ఢిల్లీ వెళ్లారనే అనుమానా లున్నాయనీ అన్నారు.

హరీశ్‌రావు అలక వెనుక కారణాలు ఏమిటనీ అద్దంకి అడిగారు. పార్టీలో చీలికకు హరీశ్‌రావు ప్రయత్నం చేస్తున్నాడనీ అందుకే ఢిల్లీ వెళ్లాడనే అనుమానాలు న్నాయన్నారు. జీవన్‌రెడ్డిని ఐరన్‌లెగ్‌గా బిఆర్ఎస్ కార్యకర్తలు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. యేడాది తర్వాత బయ టకు వచ్చి కెసిఆర్ జగిత్యాల సభకు వెళ్తుంటే ఆ సభకు హరీశ్‌రావు ఎందుకు వెళ్లడంలేదు.. హరీశ్‌రావును టార్గెట్ చేసుకుని విమర్శలుచేసి కవిత పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిందన్నారు.

# మునిగిపోయే పడవ బిఆర్ఎస్

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీమునిగిపోయే పడవ హరీశ్‌రావు ఢిల్లీ పయనంతో ఆ పార్టీభవిష్యత్ అధంకారంలోకి నెట్టి వేయ బడిందని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీ భవన్‌లో మీడియాతో సోమవారం మాట్లాడుతూ జీవన్‌రెడ్డి పార్టీలో చేరడం బిఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదు. దీనితో పార్టీలో ముసలం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. జీవన్‌రెడ్డిని ఎప్పుడూ హరీశ్‌రావు పార్టీలోకి ఆహ్వానించలేదని కెటిఆర్ జీవన్‌రెడ్డి ఇంటికి వెళ్లినప్పుడు హరీశ్‌రావు వెళ్లలేదనీ అన్నారు. రెండోసారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కెటిఆర్ హరీశ్‌రావు ఇంటికి వెళ్లి బతిమిలాడి తీసుకువెళ్లారని చెప్పారు. కెసిఆర్ ఇంటికి జీవన్‌రెడ్డి వచ్చినప్పుడు హరీశ్‌రావు వెళ్ళలేదనీ ఆయన అన్నారు. కవిత బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకుంటుందనీ వివరిచారు. హరీశ్‌రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందనీ ఆయన వివరించారు. హరీశ్‌రావు భవిష్యత్ ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసు. కెసిఆర్ సంవత్సరంలో ఒక రోజు పండుగకు బయటకు వస్తున్నారనీ ఎద్దేవా చేశారు. జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టం ఎక్కువ అని బిఆర్ఎస్ అభిమానులు అభిప్రాయపడుతున్నారని అన్నారు. జీవన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ళ కార్యకర్తలకే ఇష్టం లేదనీ తెలిపారు. జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మాట్లాడారు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ సముచిత స్థానం ఇచ్చిందనీ ఆయన ఏకరువుపెట్టారు. బిఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే విఐపిగా చూస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసనీ ఆయన అన్నారు. జీవన్‌రెడ్డిని చేర్చుకుని కాంగ్రెస్ బలహీన పడింది అని చెప్పే ప్రయ త్నం బిఆర్ఎస్ చేస్తోందని అన్నారు.


మంగోలియాలో జరిగిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన డిఎస్‌పి నిఖత్‌జరీన్‌ను అభినందిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి. చిత్రంలో అదనపు డిజి మహేష్‌భగవత్, ఐజి గజారావు భూపాల్ తదితరులు

# సినీనటుడు ప్రకాష్‌రాజ్‌పై పంజాగుట్ట పిఎస్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** భారత పురాణ ఇతిహాసాలను కించపరిచే విధంగా శ్రీరాముడిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన నటుడు ప్రకాష్ రాజ్ పై సినీ నటీ కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నటుడు ప్రకాష్‌రాజ్‌పై కఠినచర్యలు తీసుకో వా లంటూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు అందించిన ఫిర్యాదు కాపీలో పేర్కొన్నారు.

# హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీహబ్‌గా తీర్చిదిద్దిన నేత చంద్రబాబు

### బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు సోమవారం తన 76వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు రాజకీయ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో తెలంగాణకు చెందిన నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దింది చంద్రబాబేనని ఆయన కొనియాడారు."1990లలోనే చంద్రబాబు స్పష్టమైన విజన్‌తో పనిచేశారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్లను ప్రణాళికాబద్ధంగా విస్తరించి,తెలుగు యువతను ప్రపంచ ఐటీ రంగానికి పరిచయం చేశారు' అని అరవింద్ పోస్ట్ చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాలను ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి, లక్షలాది ఉద్యోగాలకు మార్గం సుగమం చేశారని తన పోస్టులో అరవింద్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వ పటిమ, దార్శనికత వల్లే హైదరాబాద్ నేడు ఈ స్థాయిలో ఉందని అభిప్రాయపడ్డారు.

# సెన్సస్ శిక్షణా తరగతుల సమయం మార్చాలి

### ఉపాధ్యాయ సంఘాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** సెన్సస్ శిక్షణా తరగతుల సమయం మార్చాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న ఎండ తీవ్రత నేపథ్యంలో సెన్సస్ శిక్షణా తరగతుల సమయం మార్చాలని సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న అధిక వేడిమి దృష్ట్యా సెన్సస్ ట్రైనింగ్ క్లాసులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించాలని తెలంగాణ సెన్సస్ డైరెక్టర్ భారతి హులికెరిని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి కలిసి వినతిపత్రం అందజేశారు. వేసవి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల పైబడి ఉంటున్నందున ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు కూర్చోవటం ఇబ్బందిగా ఉంటుందని, అధిక వేడిమి వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని వివరించారు. డైరెక్టర్ గారు సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ సమయం ఏదైనా శిక్షణ సంపూర్ణంగా జరగాలని, సరైన గణాంకాల సేకరణకు శిక్షణ తప్పనిసరి అన్నారు. వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్లకు పంపిస్తామని, వారు స్థానికంగా ఉన్న పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటారని చెప్పారని యుటిఎఫ్ నేతలు తెలిపారు.

**సెన్సస్ శిక్షణ తరగతులను ఉదయం వేళల్లో నిర్వహించాలి: ఎస్టీయు టియస్**

రాష్ట్రంలో తీవ్రమైన ఎండలు, వడగాలుల కారణంగా సెన్సస్ శిక్షణ తరగతులు రోజంతా కాకుండా ఉదయం వేళల్లో నిర్వహించాలని జనగణన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ భారతి హులికెరిని ఎస్టీయూ టియస్ సంఘం కోరింది. ఈ మేరకు సోమవారం సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. సదానందం గౌడ్, జుట్టు గజేందర్‌లు వినతిపత్రం అందజేశారు. మొదటి దశ గృహాల జాబితా, గృహ గణన కింద ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులకు నాలుగు దశల్లో శిక్షణ కార్యక్రమం ఈ నెల 18 నుండి మే 5 వరకు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఎండలు వడగాలుల పరిస్థితులు నెలకొని, ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు మించి నమోదవుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో, రోజంతా సాగే శిక్షణా తరగతుల్లో పాల్గొనే ఉపాధ్యాయుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని వివరించారు. కాబట్టి సెన్సస్ శిక్షణా తరగతుల వేళలను మార్చాలని కోరారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఫిక్సింగ్ పాలిటిక్స్

### బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్

**హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేయడానికి పరస్పర అవగాహనతో రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒకేరోజు జిల్లాల్లో పోటాపోటీగా భారీ సభలు నిర్వహించడం యాదృచ్ఛికం కాదని, ఇది ముందే రాసుకున్న స్క్రిప్ట్ అని విమర్శించారు. ఉత్తర తెలంగాణలో బిజెపి బలంగా ఎదుగుతుండటాన్ని జీర్ణించుకోలేక, ఆ ప్రభంజనాన్ని అడ్డుకోవడానికే ఈ ఇద్దరు నేతలు ఒక్కటయ్యారని ఆయన ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ తీరుపై సుభాష్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి పదవి పోయి 26 నెలలైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా, ప్రతిపక్ష నేతగా కనీసం అసెంబ్లీకి కూడా సరిగ్గా రావడం లేదని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై గళమెత్తకుండా, కేవలం పార్టీ ప్రయోజనాల కోసం ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతుంటే వారిని పట్టించుకోకుండా, జగిత్యాల పర్యటన పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ స్థాయి సౌకర్యాలు, కోట్ల రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్న కెసిఆర్ ప్రజాసమస్యలను విస్మరించి కేవలం సంతకాలు పెట్టడానికే నామమాత్రంగా అడపాదడపా అసెంబ్లీకి వస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పినట్లు సిబిఐ విచారణకు పూర్తిస్థాయిలో అనుమతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో పొలిటికల్ టూరిజం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఒక్కో పర్యటనకు రూ. 25 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని, ఆ డబ్బు రైతులకు ఇస్తే మేలు జరిగేదని సూచించారు.

# ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల ఆత్మహత్యలు

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రభుత్వ అలసత్వం వల్ల విద్యావ్యవస్థ కుదేలవుతోందని విమర్శించారు.విద్యార్థి ప్రణీత్ ఆత్మహత్యపై దిగ్భ్రాంతి: నగర శివారులోని శ్రీ ఇందు ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న ప్రణీత్ అనే విద్యార్థి, కాలేజీ యాజమాన్యం ఫీజుల కోసం ఒత్తిడి చేయడంతో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.గత 30 నెలల కాంగ్రెస్ పాలనలో బడ్జెట్ విడుదల చేయక పోవడంతో సుమారు 18 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఇప్పటివరకు ఎనిమిది మంది విద్యార్థులు బలికావడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ధ్వజమెత్తారు.

ఫీజులు చెల్లించలేదన్న సాకుతో యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికేట్లను ఇవ్వడం లేదని, దీనివల్ల ఉద్యోగ అవకాశాలు కోల్పోవడమే కాకుండా, విదేశీ విద్యకు వెళ్లే విద్యార్థులు సైతం తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల్లో 42 శాతం కోటా అమలు చేయకపోవడం, సమాచార కమిషనర్లుగా బీసీలకు అవకాశం కల్పించకపోవడం వంటి చర్యలతో ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మంత్రులు, ఎమ్మెల్యేలు మౌనం వీడాలని, లేనిపక్షంలో రాజీనామా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహిళా బాక్సర్ నిఖత్ జరీన్‌కు డిజిపి అభినందన

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మంగోలియాలోని ఉలాన్‌బాటర్‌లో జరిగిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన డిఎస్‌పి నిఖత్ జరీన్‌ను డిజిపి శివధర్ రెడ్డి సోమవారం నాడు తన కార్యాలయంలో అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో నిఖత్ జరీన్ రాణిస్తున్న తీరు అద్భుతంగా వుందని, ఇది పోలీసు శాఖకు ఎంతో కీర్తిని తెచ్చి పెడుతుందని డిజిపి కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరింత ఎత్తుకు ఎదిగి మరి న్ని పతకాలు అందుకోవాలని డిజిపి ఆకాంక్షించారు. కాగా ఉత్తర్‌ఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగిన పోలీసు వాటర్ స్పోర్ట్స్ క్లస్టర్ పోటీలలో పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులు రామకృష్ణ, కానిస్టేబుల్ రాజులను కూడా డిజిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు క్రీడలు, సంక్షేమ విభాగం ఐజి గజారావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ భేటీ ఖరారు

### ఆరేళ్ల తర్వాత 28న సమావేశం


**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** సాంఘిక (ఎస్సీ) సంక్షేమ శాఖలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి అత్యున్నత నిర్ణాయక మండలి అయిన బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ (బీజీసీ) భేటీ కావాలని నిర్ణయించింది. ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్స్, కోర్టు కేసులు, ప్రమోషన్లు, రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ఖర్చు, అవి వినియోగం జరుగుతున్న తీరుతెన్నులు, వివిధ పథకాల అమలవుతున్న విధానం, వాటి పనితీరుపై చర్చించి గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయం తీసుకోనుంది. కాగా దాదాపు ఆరేళ్ల తర్వాత ఈ నెల 28 తేదీన బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్‌ను నిర్వహిచేందుకు తెలంగాణ సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చివరిసారిగా 2020 సంవత్సరంలో జరిగింది. సుదీర్ఘ విరామం తర్వాత ఇప్పుడు మళ్లీ గర్నింగ్ కౌన్సిల్ తిరిగి భేటీ జరుగుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశానికి ముందుగా దీనికి సంబంధించి ఈ నెల 21న సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ సమావేశంలో చర్చించాల్సిన ప్రధాన అంశాలు, ఎజెండాపై అధికారులు ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు.

# పోలీసుల అదుపులోని నిందితుడు మృతి

### అనుమానాలకు తావిస్తున్న ఘటన

### మార్చురీలో ఉన్న సైదాచారి మృతదేహాన్ని పరిశీలించిన కోదాడ జడ్జి, ఆర్డీఒ, సూపరింటెండెంట్

**సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త:** సూర్యాపేట పట్టణంలో వృద్ధురాలు ఇరుగు పాపమ్మ (85) హత్య, నగల దోపిడీ కేసులో నిందితునిగా గుర్తించిన పోలీసులు, సైదాచారిని అదుపులోకి సూర్యాపేటకు తరలిస్తున్న క్రమంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పలు సందేహాలకు దారితీస్తోంది. నిందితుడు సైదాచారి సూర్యాపేట పట్టణంలో తన తల్లితో కలిసి చాలాకాలంగా నివాసం ఉంటూ, వృత్తిరీత్యా సెంట్రింగ్ పనులు చేసేవాడు అని తెలిసింది. గత శనివారం జరిగిన ఈ ఘటనలో, సైదాచారి వృద్ధురాలితో పరిచయం పెంచుకుని సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు దోచుకుని, వాటిని మిర్యాలగూడలోని ఓ ఫైనాన్స్ సంస్థలో కుదువ పెట్టి అనంతరం ఏపీలోని గాయాలగూడెంకు పరారైనట్లు పోలీసులు గుర్తించారు.పోలీసులు అతడిని గాయాలగూడెంలో అదుపులోకి తీసుకుని సూర్యాపేటకు తరలిస్తుండగా,సోమవారం అర్ధరాత్రి 1:00 గంటల సమయంలో కోదాడ సమీపంలో అస్వస్థతకు గురికాగా వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే సైదాచారి మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే, ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు లు గోప్యంగా ఉంచడం, శవపరీక్ష గదిని పోలీసులు తమ నియంత్రణలో ఉంచి మీడియాను అనుమతించకపోవడం వంటి పరిణా మాలు అనుమానాలకు తావిస్తున్నాయి. మృత దేహాన్ని సోమవారం సాయంత్రం కోదాడ జడ్జి, ఆర్డీఓ సూర్యనారాయణ, ఆసు పత్రి సూపరిం టెండెంట్ దశరథ నాయక్ పరిశీలిం చారు. ఆసుపత్రి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, కుటుంబ సభ్యులు కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు, ముగ్గురు ఎస్సైలు, పలువురు కానిస్టేబుళ్లతో భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా మృతదేహాన్ని ఫోరెన్సిక్ ప్రొఫెసర్ల పోస్టుమార్టం చేయాల్సి ఉన్నందున హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వైద్యశాల సూపరింటెండెంట్ తెలిపారు.ఈ విషయంపై జిల్లా ఎస్పీ కె. నరసింహ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

మాట్లాడుతూ, హత్య కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిసర ప్రాంతాల సీసీ కెమెరాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించామని తెలిపారు.అతని కదలికలను అనుసరించి మిర్యాలగూడ, అనంతరం ఏలూరు పక్కన గాయాలగూడెంకు వెళ్లినట్లు నిర్ధారించామని చెప్పారు. ఆదివారం పోలీసులు అక్కడికి చేరుకుని మృతుడు చిన్న కుమారుడు సమక్షంలోనే సైదాచారి నేరాన్ని ఒప్పుకున్నట్లు వెల్లడించారు. దోచుకున్న బంగారాన్ని తన బామ్మర్ది ఆనంద్ సహాయంతో మిర్యాలగూడ లోని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ కంపెనీలో కుదువ పెట్టినట్లు తెలిపాడు.అనంతరం విచారణ నిమిత్తం సూర్యాపేటకు తరలిస్తుండగా కోదాడ వద్ద అస్వస్థతకు గురికాగా ఆసుపత్రికి తరలించేలోపు సైదాచారి మృతి చెందినట్లు ఎస్పీ పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# పోలీసు కస్టడీ నుంచి పారిపోయేందుకు రిమాండ్ ఖైదీల యత్నం

### సైదాబాద్ చౌరస్తాలో హైడ్రామా

### వెంటాడి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి పరిధిలో జరిగిన మోటార్ సైకిల్ చోరీ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న ముగ్గురు దొంగలను విచారణ నిమిత్తం నాంపల్లి కోర్టుకు తీసుకువచ్చి తిరిగి జైలుకు తరలిస్తుండగా పోలీసు ఎస్కార్టు నుంచి ఇద్దరు తప్పించుకునేం దుకు యత్నించారు. అయితే ఎస్కార్ట్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులు పారిపోయేందుకు యత్నించిన ఇద్దరు నేరగాళ్లను రోడ్డుపై వెంటాడి ప ట్టుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం సైదాబాద్ చౌరస్తా వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన సాధుల నరేష్ (24) పటాన్‌చెరువులో వుంటూ బ్లింక్ సంస్థలో ఉద్యోగం చేస్తూ దొంగతనాలు కూడా చేస్తున్నాడు. ఇతని మిత్రులు ఖానాపూర్‌కు చెంది న నిరుద్యోగులు భుక్య వంశీ (23), మల్లీం వంశీ (23)లతో కలిసి నేరాలు చేయసాగాడు. ముగ్గురు కలిసి ఇప్పటి వరకు మెట్‌పల్లిలో రెండేళ్ల క్రితం ఒక బైక్ చోరీ చేయగా ఆ తరువాత అమీన్‌పూర్‌లో మరో చోరీ కేసులో అరెస్టయ్యారు. తాజాగా ఈ నెల 12వ తేదీన బోయిన్‌పల్లిలో ఒక బైక్ చోరీ తో పాటు స్నాచింగ్ కేసులో అరెస్టయ్యారు. ముగ్గురిని అదే రోజున రిమాండుకు తరలించారు. కాగా వీరిని విచారణ నిమిత్తం సోమవారం నాంపల్లి కోర్టుకు బోయిన్‌పల్లి పోలీసులు తీసుకువచ్చారు. విచారణ తరువాత కోర్టు ఆదేశాల మేరకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలిస్తుండగా ఐదు గంటల ప్రాంతంలో సైదాబాద్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. ఈ సమయంలో ముగ్గురు నిందితుల్లో నరేష్ మల్లీం వంశీలు పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకునే క్రమంలో వాహనం నుంచి దూకి పారిపోసాగారు. ఈ సమయంలో ఎస్కార్టు పోలీసులు మొదట వంశీని రోడ్డుపై వెంటాడి పట్టుకు న్నారు. నరేష్ మరికొంత దూరం పారిపోగా అతన్ని స్థానిక పోలీసుల సహ కారంతో ఎస్కార్టు పోలీసులు పట్టుకున్నారు. పోలీసు కస్టడీ నుంచి పారిపో యేందుకు యత్నించిన ఇద్దరిపై డబీర్‌పురా పోలీసుస్టేషన్‌లో ఎస్కార్టు పోలీసులు ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేశారు. వీరిద్దరు నిం దితులను డబీర్‌పురా పోలీసు స్టేషన్‌లో విచారణ నిమిత్తం వుంచగా వీరితో పాటున్న మరో నిందితుడు భుక్యావంశీని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఆట





# హైదరాబాద్ గర్జన.. ఢిల్లీకి సవాల్!

**హైదరాబాద్, ఏప్రిల్ 20(వార్త క్రీడా ప్రతినిధి)**
సొంతగడ్డపై వరుస విజయాలతో జోరు మీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్... నేడు ఢిల్లీ క్యాపిటల్‌తో తలపడనుంది. ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఆరేంజ్ ఆర్మీ, ఢిల్లీ క్యాపిటల్స్ మూడేసి విజయాలతో నాలుగు, అయిదు స్థానాల్లో ఉన్నాయి. సొంతగడ్డపై తలపడుతుండడం సన్‌రైజర్స్‌కు అనుకూలించే అంశం. ఉప్పల్‌లో ఇది నాలుగో మ్యాచ్ కాగా, చివరి రెండు మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్‌పై జయభేరీ మోగించింది. అదే జోరు డీసీపైనా కొనసాగించి హ్యాట్రిక్ విన్ ఖాతాలో వేసుకోవడంపై దృష్టి సారించింది.

అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, క్లాసెన్ చక్కని ఫామ్‌లో ఉన్నారు. క్లాసెన్ అయితే నిలకడైన ఆటతీరును కనబరుస్తున్నాడు. టాప్ ఆర్డర్ ధాటిగా ఆడితే భారీ స్కోరు ఖాయం. నితీష్ కుమార్ కూడా బంతి, బ్యాట్‌తో అలరిస్తున్నాడు. యువ పేస్ త్రయం హింగే, సకీబ్, శివంగ్‌తో కూడిన బౌలింగ్.. ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలోనే ఉంది.

ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా రెండు విజయాలతో చక్కని ఆరంభాన్ని అందుకున్నప్పటికీ, ఆతర్వాత వరుస ఓటములతో వెనుకబడింది. ఆర్సీబీతో జరిగిన గత మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్.. ఉత్కంఠ భరితమైన చివరి ఓవర్‌లో విజయాన్ని ఖాయం చేశాడు. కేఎల్ రాహుల్, నిస్సాంక, సమీర్ రిజ్వీ బ్యాట్‌కు పనిచెప్పాల్సి ఉంటుంది.

ఈ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అభిషేక్ శర్మ కీలక బ్యాటర్ కావచ్చు. ఈ ఓపెనర్ ఆరు ఇన్నింగ్స్‌లలో 229.26 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 188 పరుగులు చేసి, తన విధ్వంసకర ఫామ్‌ను ప్రదర్శించాడు. ట్రావిస్ హెడ్‌తో కలిసి ఓపెనర్‌గా అతని దూకుడు జట్టుకు కీలకం కానుంది. ఈ మ్యాచ్ అభిషేక్ వర్సెస్ లుంగి ఎంగిడిగా మారనుంది. ఈ దక్షిణాఫ్రికా పేసర్ ఐదు మ్యాచ్‌లలో ఏడు వికెట్లు తీసి ఎర్లీ బ్రేక్‌త్రూలు అందిస్తున్నాడు. ముఖ్యంగా ఎంగిడి స్లో డెలివరీలు అంచనా వేయడం కష్టంగా మారుతోంది. అభిషేక్ తో పాటు ఆరేంజ్ ఆర్మీ టాప్ ఆర్డర్‌ను ఎంత తొందరగా పెవిలియన్‌కు చేర్చడంపైనే ఢిల్లీ ఆశలు ఉంటాయి.

**హెడ్ టు హెడ్**





**ఐపీఎల్‌లో నేటి మ్యాచ్**

| | |
|---|---|
| సన్‌రైజర్స్ హైదరాబాద్ V/S ఢిల్లీ క్యాపిటల్స్ | రాత్రి 7.30 గం.లకు |

ఇరుజట్లు ఇప్పటివరకు 26 మ్యాచ్‌ల్లో తలపడగా సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకింత పైచేయిగా ఉంది. ఎస్ఆర్‌హెచ్ 13 మ్యాచ్‌ల్లో, ఢిల్లీ క్యాపిటల్స్ 11 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఒక మ్యాచ్ టై కాగా, మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు.

**పిచ్ రిపోర్ట్**

ఉప్పల్ పిచ్ బ్యాటింగ్ ఫ్రెండ్లీగా ఉంటుంది. గత ఎస్ఆర్‌హెచ్, సీఎస్‌కే మ్యాచ్‌లో బౌలర్లు చక్కగా రాణించారు. టాస్ గెలిచిన జట్టు ముందుగా బౌలింగ్ తీసుకోవడం బెటర్.

**జట్ల వివరాలు(అంచనా)**

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** అభిషేక్, హెడ్, ఇషాన్ (కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, నితీష్ కుమార్, శివంగ్ కుమార్, ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్, ఎషాన్ మలింగ; **ఇంపాక్ట్ ప్లేయర్:** హర్ష్ దూబే

**ఢిల్లీ క్యాపిటల్స్:** నిస్సాంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సమీర్ రిజ్వీ, అక్షర్‌పటేల్(కెప్టెన్), మిల్లర్, స్టబ్స్, నబీ, ఎన్గిడి, కుల్దీప్, నటరా



# గుజరాత్‌పై సెంచరీ మోత

## ముంబై విక్టరీ

# ఆపరేషన్ తిలక్

***తిలక్ వర్మ.. ఫామ్‌లో లేని ప్లేయర్. ఆడిన అయిదు మ్యాచ్‌ల్లో మొత్తం పరుగులు 45. అత్యధిక స్కోరు 20. ఇది గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌కు ముందు గణాంకాలు. ఆహ్మాదాబాద్‌లో ముంబై ఇండియన్స్ 96 రన్స్‌కే నాలుగు వికెట్లు. అప్పటికే 13 ఓవర్లు పూర్తి. తిలక్ కూడా సింగిల్స్‌తోనే అతికష్టంతో నెట్టుకొస్తున్నాడు. 22 బంతుల్లో కేవలం 19 రన్స్. ఒక్క బౌండరీ లేదు. దీంతో ముంబై ఇండియన్స్ టీమ్, ఫ్యాన్స్ పూర్తి నిరాశలో. 150 రన్స్ అయితే మహా గొప్ప అనుకున్నారంతా. ప్రశాంతంగా ఆడుతున్న తిలక్ సునామీలా విరుచుకుపడ్డాడు. 33 బంతుల్లో హాఫ్ సెంచరీ. మరో 12 బంతులు ముగిసేసరికి సెంచరీ. దీంతో ముంబై 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 199 రన్స్.***


ఆహ్మాదాబాద్: నరేంద్ర మోదీ స్టేడియం తిలక్... తిలక్.. అంటూ మార్మోగింది. హైదరాబాద్‌కా ధమ్ బిర్యానీ ఫ్లవరేంటో జీటీకి చూపాడు. తుపాన్ ముందరి ప్రశాంతంలా... సింగిల్స్‌కే పరిమితమైన తిలక్ వర్మ(45 బంతుల్లో 101 నాటౌట్) ... ఆ తర్వాత ఒక్కసారిగా గేర్ మార్చాడు. ఆకాశమే హద్దుగా సిక్సర్లతో గుజరాత్ బౌలర్లను వణికించాడు. ఆహ్మాదాబాద్ స్టేడియంలో సునామీ సృష్టించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో మూడో సెంచరీ. తన ఐపీఎల్ కెరీర్‌లో ఫస్ట్ సెంచరీ నమోదుచేశాడు.

మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ ఆరంభంలో తడబడింది. పవర్ ప్లేలోనే రబడ మూడు వికెట్లతో హడలెత్తించాడు. డీకాక్(13), డానిష్(2), సూర్యకుమార్ యాదవ్15) వికెట్లను కూల్చాడు. 44 పరుగులకే ముంబై మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో నమన్ ధిర్‌తో తిలక్ వర్మ జతకలిశాడు. క్రీజ్‌లోకి వస్తూనే డబుల్‌తో పరుగుల ఖాతా తెరిచాడు. నమన్ ధిర్(32 బంతుల్లో 45) ఆడుతున్నంతసేపు సింగిల్స్‌తో సఫోర్ట్ రోల్ పోషించాడు. 22 బంతుల్లో సింగిల్స్‌తోనే 19 రన్స్ చేశాడు.

నమన్ ధీర్ 13వ ఓవర్లో ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో అవుటయ్యాక... ఆపరేషన్ తిలక్ ప్రారంభమైంది. 15వ ఓవర్లో ఒక్కసారిగా గేర్ మార్చాడు. ఆ ఓవర్ తొలి బంతికే లాంగ్ ఆన్ మీదుగా సిక్స్ సాధించాడు. అక్కడి నుంచి మొదలైన తిలక్ విధ్వంసం 20వ ఓవర్ చివరి బంతి వరకూ కొనసాగింది. ప్రసిద్ధ్ కృష్ణ ఓవర్లో సిక్స్, ఫోర్, ఫోర్‌తో మొత్తం 19 రన్స్ సాధించాడు. రషీద్ ఓవర్లోనూ ఓ సిక్స్, ఓ ఫోర్‌తో 15 రన్స్ పిండుకున్నాడు. ఇక అశోక్ శర్మ వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్లోనే ఏకంగా 26 రన్స్ బాదాడు. తొలి బంతికి సిక్స్‌తో హాఫ్‌సెంచరీ కంప్లీట్ చేసిన తిలక్.. ఆ తర్వాత డబుల్, బ్యాక్ టు బ్యాక్ రెండు ఫోర్లు, బ్యాక్ టు బ్యాక్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సిరాజ్ వేసిన 19వ ఓవర్లో రెండు ఫోర్లతో 10 రన్స్ చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన చివరి ఓవర్లో మొదటి బంతికి ఫోర్, రెండో బంతికి సిక్స్... చివరి రెండు బంతులకు సిక్స్, ఫోర్ బాది అజేయం సెంచరీ మోత మోగించాడు. ఈ ఓవర్లో 22 రన్స్ సాధించాడు. 22 బంతుల్లో 19రన్స్ చేసిన తిలక్.. తరువాతి 23బంతుల్లో ఏకంగా 82 రన్స్ చేశాడు. అంటే ప్రతి బంతికి ఓ ఫోర్ లెక్కన. తొలి ఫిఫ్టీకి 33 బంతులు తీసుకుంటే, సెకండ్ ఫిఫ్టీకి జస్ట్ 12 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. ఈ విధంగా ఐపీఎల్‌లో తన తొలి సెంచరీ అందుకున్నాడు. తిలక్ ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఏడు సిక్స్‌లు ఉన్నాయి. తిలక్ వర్మ మెరుపులతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 199 రన్స్ సాధించింది.

200 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్... 100 పరుగులకే ఆలౌటైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే బుమ్రా బ్రేక్ అందిస్తే.. ఆ తర్వాత హార్దిక్, మిడిల్ ఓవర్లలో అశ్విన్(4 వికెట్లు), సాంట్నర్(2 వికెట్లు), ఘజాన్‌ఫర్(2 వికెట్లు) గుజరాత్ పనిపట్టారు. గిల్, బట్లర్, సుదర్శన్ అంతా నిరాశపరిచాడు. వాషింగ్టన్ సుందర్(26)దే గుజరాత్‌ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు

# రెజ్లర్ జాదవ్‌కు పద్మవిభూషణ్ ఇవ్వాలి



**ముంబై:** స్వతంత్ర భారతావనికి తొలి వ్యక్తిగత ఒలింపిక్ మెడల్ అందించిన రెజ్లర్ కేడీ జాదవ్‌కు మరణానంతరం దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్..మే 4లోగా ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బాంబే హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మే 5కు వాయిదా వేసింది. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కేడీ జాదవ్‌కు గుర్తింపు ఇవ్వాలని ఆయన కుటుంబం పోరాడుతోంది. పద్మవిభూషణ్ ఇవ్వాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసిన కేడీ జాదవ్ కుమారుడు... చివరకు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన బాంబే హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

మహారాష్ట్రలోని గోలేశ్వర్‌కు చెందిన ఫ్రీస్టయిల్ రెజ్లర్ కేడీ జాదవ్.. 1948 లండన్ ఒలింపిక్స్‌లో మొదటిసారి బరిలోకి దిగి ఆరో స్థానంతో సరిపెట్టాడు. 1952 హెల్సింకీ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం అందించాడు. టీమ్ విభాగం హాకీలో మాత్రమే అప్పటివరకు భారత్ మెడల్స్ సాధిస్తూ వచ్చింది. వ్యక్తిగత విభాగంలో భారత్‌కు ఇదే తొలి మెడల్. 1984లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కేడీ జాదవ్ మరణించారు. మరణానంతరం క్రీడా పురస్కారం అర్జున అవార్డును 2000 సంవత్సరంలో ప్రకటించి కేంద్ర ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. అయితే పౌర పురస్కారంతో గౌరవించాలని కేడీ జాదవ్ కుటుంబం పోరాటం చేస్తోంది.



వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఏప్రిల్ 20:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ దేశీయ స్టాక్‌సూచీలు సోమవారం లాభాల్లోనే ముగిసాయి. ఐటి, పిఎస్‌యు బ్యాంకులు, ఆటో స్టాక్స్ వంటివి ఊతం ఇస్తే ఐటి మెటల్ రంగ స్టాక్స్ మాత్రం ఒత్తిడికి లోనయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో మందగమనం నెలకొన్నా క్రమేపీ పెరుగుతూ వచ్చాయి. నాలుగో త్రైమాసిక ఫలితాలను ఇన్వెస్టర్లు గమనిస్తూ ట్రేడింగ్ నిర్వహించారు. ముడిచమురు, బంగారం, రూపాయిమారకం వంటివికూడా ప్రభావితం చేసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 26.76 పాయింట్లుపెరిగి 78,520.30 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 11.30 పాయింట్లుపెరిగి 24,364.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. గడచిన రెండు సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ కూడా 0.68శాతం, 0.70శాతం చొప్పున పెరిగాయి. జెఎస్‌డబ్ల్యు స్టీల్ 2.80 శాతం, ఎస్‌బిఐ 2.20శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.56శాతంచొప్పున పెరిగాయి.

బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్‌సూచీ 0.09శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.15శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 1840 కంపెనీల షేర్లు పెరిగాయి. 2548 షేర్లు క్షీణించాయి. మొత్తం 198 షేర్లు స్థిరంగా కొనసాగాయి. భారత్ రూపాయి మారకం విలువలు 93.09గా కొనసాగితే ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ సెటిల్‌మెంట్‌దరలు రూ.1,53,563గా కొనసాగాయి. పదేళ్ల అమెరికా బాండ్లు 4.263శాతంగా కొసాగాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు జూన్‌నెల సెటిల్‌మెంట్లకు సంబంధించి 4.18 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 94.56 డాలర్లుగా కొనసాగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.56 శాతం క్షీణించింది. ఐసిఐసిఐబ్యాంకు 0.63శాతం, బిలియన్‌బ్రెయిన్స్ గారేజ్ వెంచర్స్ 0.93శాతం క్షీణించింది. ట్రెంట్ 3.33శాతంపెరిగితే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.83శాతం క్షీణించింది. ఆదిత్య బిర్లా మనీ 7.01శాతం పెరిగింది. మాస్టెక్ 3.26శాతం క్షీణించింది.

భెల్ 2.81శాతంపెరిగితే ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజి 7.81శాతం క్షీణించింది. డెక్కన్ గోల్డ్ మైన్స్ 13.18శాతం పెరిగింది. ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తిచూపించడమే ఇందుకు కీలకం. ఇక హాత్‌వే కేబుల్ డేటాకామ్ 4.49శాతం క్షీణించింది. స్టెర్లింగ్ విస్డమ్ రెన్యువబుల్ ఎనర్జీ 9.08శాతం పెరిగింది. ఇంటర్ ఆర్చ్ బిల్డింగ్ సొల్యూషన్స్ సంస్థ షేర్లుకూడా వారం ప్రారంభంలో 3.90 శాతం పెరిగాయి. పిఎన్‌జిఎస్ రేవా డైమండ్ జ్యుయెలరీ 0.56శాతం పెరిగింది. అక్షయ తృతీయ అమ్మకాలు కూడా దేశీయ స్టాక్ మార్కెట్ల లాభాలకు ఊతం ఇచ్చాయి.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభం 2014 కోట్లు

बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra

**ముంబయి, ఏప్రిల్ 20:** బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో గణనీయంగా వృద్ధిని సాధించింది. 34.9శాతంపెరిగి రూ.2014కోట్లకు లాభాలు పెరిగాయి. నికర వడ్డీ ఆదాయం పెరగడమే లాభాల్లో వృద్ధికి దారితీసింది. పూణే కేంద్రంగా పనిచేస్తున్న ఈ బ్యాంకు అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.1493కోట్లు మాత్రమే సాధించింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం, రూ.18.9శాతం పెరిగి రూ.3702 కోట్లకు చేరింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 3116 కోట్లు సాధించింది. స్థిరాస్థిప్రమాణాలపరంగాచూస్తే ఎన్పీయేలు స్థూల రుణాల్లో 1.45శాతంగా ఉన్నాయి. అదే గత త్రైమాసికంలో 1.6శాతంనుంచి గణనీయంగా తగ్గించుకుంది. స్థూల ఎన్పీఎలు రూ.4245.97 కోట్లుగా ఉన్నాయి. ఇక నికర ఎన్‌పిఎలు కూడా పది బేసిస్ పాయింట్లు క్షీణించి 0.2వాతానికి చేరాయి. నికరంగా రూ.383.74 కోట్లుగా ఉన్నాయి. దీనివల్ల బ్యాంకు తక్షణ కేటాయింపులు రూ.617 కోట్లకు తగ్గాయి. గత ఏడాది ఇదేకాలంలో రూ.983 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈక్విటీ, డెట్ రంగాలనుంచి రూ.7500 కోట్లు నిధులు కూడా సమీకరించింది. దీర్ఘకాలిక ఇన్‌ఫ్రా బాండ్ల రూపంలో 2027లో రూ.10వేలకోట్లు సమీకరించాలనినిర్ణయించింది. అలాగే విదేశీకరెన్సీ బాండ్లరూపంలో 500మిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయించింది. బ్యాంకు లాభాలు పెరగడంతో షేర్లు కూడా 5.8శాతం పెరిగాయి.


## 19 పైసలు క్షీణించిన రూపాయి

**ముంబయి, ఏప్రిల్ 20:** డాలరుతో రూపాయి మారకం విలువలు వారం ప్రారంభంలో 19 పైసలు క్షీణించాయి. ట్రేడింగ్ ముగిసేనాటికి 93.10 రూపాయలుగా నమోదుచేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతుండటం, డాలర్ చెల్లింపులు పెరగడం వల్లనే రూపాయి క్షీణత ఉన్నట్లు నిపుణులు చెపుతున్నారు. ఫోరెక్స్ ట్రేడర్ల అంచనాల ప్రకారం దేశీయ కరెన్సీ మళ్లీ ఒత్తిడికి లోనవుతోందని, అమెరికా, ఇరాన్‌లమధ్య నెలకొన్న వివాదాల ఫలితంగాను, హార్ముజ జలసంధి మూసివేత ఫలితాలు రూపాయి కరెన్సీని మరింత క్షీణింపచేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్‌బ్యాంకు ఫోరెక్స్ మార్కెట్ కౌంటర్లలో రూపాయి ట్రేడింగ్ 92.73 వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో92.70వరకూ సాగింది. ఒకదశలో 93.24 వరకూ దిగజారింది. చివరకు 93.10 వద్ద స్థిరపడింది. దీనితో 19 పైసలు క్షీణించినట్లు తేలింది. గత వారాంతంలో 28 పైసలు పటిష్టం అయి 92.91వద్ద ఫోరెక్ట్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసింది.

# భీమ్ యాప్‌లో ఇక సిబిల్ స్కోర్ ఫీచర్

**ముంబయి, ఏప్రిల్ 20:** భారత్ సొంత యూపీఐ పేమెంట్స్ యాప్ అయిన భీమ్, తన వినియోగదారులకు కొత్తఫీచర్ అందుబాటులోకి తెచ్చింది. ఇకపై రోజువారీ లావాదేవీలతో పాటు తమ క్రెడిట్ స్కోర్‌ను కూడా నేరుగా యాప్‌లోనే చూసుకునే వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కు చెందిన భీమ్ సర్వీసెస్ లిమిటెడ్, ప్రముఖ క్రెడిట్ బ్యూరో ట్రాన్స్ యూనియన్ సిబిల్‌తో చేతులు కలిపింది. ఈ కొత్త ఫీచర్ ద్వారా యూజర్లు తమ సిబిల్ స్కోర్‌తో పాటు పూర్తి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్‌ను కూడా భీమ్ యాప్‌లోనే పొందవచ్చు. యూజర్ల భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి స్పష్టమైన అనుమతి తీసుకున్న తర్వాతే క్రెడిట్ సమాచారాన్ని అందిస్తారు. భీమ్ యాప్ వెర్షన్ 4.0.19, ఆపై వెర్షన్లు వాడుతున్న వారు ఈ సేవలను వినియోగించుకోవచ్చు. కేవలం నగదు బదిలీలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఆర్థిక ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ ఫీచర్ ముఖ్య ఉద్దేశం. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఎండీ, సీఈఓ భవేశ్ జైన్ మాట్లాడుతూ భారతీయులుక్రెడిట్ విషయంలో కేవలం లావాదేవీలకే పరిమితం కాకుండా ప్రణాళికాబద్ధంగా ఆలోచిస్తున్నారు. ఈ దశలో వినియోగదారుల్లో అవగాహన పెంచడానికి ఈ ఫీచర్ ఒక ముఖ్యమైన ముందడుగని అన్నారు. యాప్‌లో సరళత, యూజర్ నియంత్రణ అనే ప్రాథమిక సూత్రాలనే ఇప్పుడు క్రెడిట్ సేవలకు కూడా విస్తరిస్తున్నామని ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ ఎండీ, సీఈఓ లలితా నటరాజ్ వివరించారు. భీమ్ యాప్‌లో బయోమెట్రిక్ అథెంటికేషన్ ఫీచర్‌ను ఎన్‌పీసీఐ ప్రవేశపెట్టింది. దీనివల్ల 5,000 వరకు లావాదేవీలను వేలిముద్ర లేదా ఫేస్ రికగ్నిషన్‌తో పూర్తి చేసే సౌకర్యం కలిగింది. భారత్ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఇటీవలే 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్ టైమ్ పేమెంట్స్‌లో 49శాతం వాటాతో యూపీఐ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది జనవరి నెలలోనే యూపీఐ ద్వారా రూ. 28.33 లక్షల కోట్ల విలువైన 21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఎన్‌పీసీఐ అభివృద్ధి చేసిన భీమ్ యాప్, 15కు పైగా భారతీయ భాషల్లో కోట్లాది మందికి భీమ్ యాప్ సేవలు అందిస్తోంది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.